PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 70 | విజయవాడ, గురువారం 10 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 10 October 2024 | Rs

చెలరేగిన హర్మన్, మంధాన

- శ్రీలంకపై 82 పరుగులతో గెలుపు
- ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్

8

రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

7లో..



డేవిడ్ బాకర్ | డెన్నిస్ హస్సాబిస్ | జాన్ ఎం.జంపర్

పరిహారం కొందరికే...

పంట నష్టం అంచనాల్లో సగానికి సగం కోత

తొలుత 6 లక్షల ఎకరాలు

చివరికి 3 లక్షల ఎకరాల్లోపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి



ఇటీవలి వరదలకు పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం అందించాల్సిన సాయంలో సగానికి కోత పడింది. హడావుడి ఎన్యూమరేషన్, మూడవ వంతు (33 శాతం)పైన నష్టం కనిపించాలన్న నిబంధన.. ఈ రెండింటి వలన రైతులకు సర్కారు ప్రకటించిన వరద సాయాన్ని లక్షల మంది మంది రైతులు కోల్పోవాల్సి వచ్చింది. ప్రభుత్వం అందించామన్న సాయంలో కూడా సరైన రికార్డులు, గుర్తింపు లేక వాస్తవంగా పంటలు సాగు చేసి నష్టపోయిన కౌలు రైతుల్లో అత్యధికులకు అన్యాయం జరిగింది. ఆగస్టు చివరిలో, సెప్టెంబర్ మొదట్లో వాయుగుండం వలన 19 జిలాల్లో పంటలను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. వాగులు, వంకలు, డ్రైన్లతో పాటు కృష్ణా, గోదావరి నదులకూ భారీగా వరదలొచ్చి లక్షల ఎకరాల్లో పంటలను ముంచాయి. అనూహ్య వరదలన్న రాష్ట్ర ప్రభుత్వం, రైతులకు ప్రత్యేక సాయం ప్రకటించింది. ఆ పరిహారం చాలదని రైతులు, కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. సర్కారు వరికి ఎకరానికి రూ.10 వేలు ప్రకటించగా, రూ.25 వేలివ్వాలని, పత్తి, మిర్చి, తోటలకు కనీసం ఎకరానికి రూ.50 వేలు కోరుతన్నారు. అయితే ప్రభుత్వం సాయాన్ని పెంచకపోగా తానిస్తానన్న పరిహారాన్ని సైతం పంటలు నష్టపోయిన రైతులందరికీ ఇవ్వలేదు.

అంత వ్యత్యాసమా?

కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందాలకు రాష్ట్ర సర్కారు సమర్పించిన నివేదికల్లోనూ ,ముఖ్యమంత్రి నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం సంభవించిందని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ సక్రమంగా జరిగితే నష్టం ఇంకా పెరిగేది. కానీ విచిత్రంగా నష్టపోయిన పంటల విస్తీర్ణం మూడు లక్షల ఎకరాలకు తగ్గింది. వ్యవసాయ పంటల విషయానికే వస్తే ఎన్యూమరేషన్ నాటికి 5.93 లక్షల ఎకరాలని అంతర్గతంగా తేల్చారు. తీరా ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేసేదగ్గరకొచ్చేసరికి అమాంతం 2.90 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. రెండు లక్షల మంది రైతులకే బ్యాంక్ ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేశారు. వీరిలో మిగతా 7లో

జమిలికి బాబు మద్దతు

విలేకరుల సమావేశంలో మోడీపై ప్రశంసలు • విశాఖ ఉక్కుపై నెలాఖరులోపు నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా దేశంపై రుద్దడానికి ప్రయత్నిస్తున్న జమిలి ఎన్నికలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మద్దతు ప్రకటించారు. ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయం తెలిపారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగిస్తాయని, దేశ ఫెడరల్ స్వభావాన్ని దెబ్బతీస్తాయన్న విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. దేశంలోని అనేక రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ సర్కారు చేసిన ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి. అయితే, చంద్రబాబునాయుడు మాత్రం దీనికి భిన్నంగా జమిలి ఎన్నికలకు మద్దతుగా సంఘ్‌పరివార్, బిజెపి చేస్తున్న వాదననే వినిపించారు. ఎన్నికలన్నీ ఒకేసారి పూర్తయితే ఐదేళ్లు పాలనపై దృష్టి సారించవచ్చని ఆయన అన్నారు. 'ఏటా ఎక్కడో చోట ఎన్నికలు జరగడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. పార్లమెంటు, అసెంబ్లీ,స్థానిక సంస్థలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది. ఆ తరువాత పాలనపైనా, అభివృద్ధిపైనా దృష్టి సారించవచ్చు.' అని చెప్పారు. హర్యానాలో బిజెపి వరుసగా మూడోసారి విజయం సాధించడం ఎన్‌డిఎకు శుభసూచకమన్నారు. హిందీ ప్రాంతాల్లో బిజెపి తగ్గుతోందనడం సరికాదని, , హర్యానా, జమ్మూకాశ్మీర్ రెండు రాష్ట్రాల్లోనూ బిజెపికి ఓట్లు పెరిగాయని చంద్రబాబు వివరించారు. 11 ఏళ్లకాలంలో మోడీ ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుండి ఐదోస్థానానికి తీసుకెళ్లారని, ఇదే పద్ధతిలో వెళితే ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం నిలుస్తుందని వివరించారు. ఎన్‌డిఏతో అలయన్స్ పెట్టుకోవడంపై గర్వపడుతున్నామని తెలిపారు.

దుర్గమ్మకు సమర్పించేందుకు పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న సిఎం చంద్రబాబు దంపతులు ..3లో

రాష్ట్రంలో అభివృద్ధి ఇలా...

మన రాష్ట్రంలో రైల్వేమీద రూ.75 వేల కోట్లు కేంద్రం ఖర్చు చేస్తోందని చంద్రబాబు చెప్పారు. దక్షిణ భారత దేశంలో హైదరాబాద్-చెన్నై-బెంగుళూరు-అమరావతిని కలిపే విధంగా ఎక్స్‌ప్రెస్ లైను వేయనున్నారని, ఇది అభివృద్ధికి కీలకం అవుతుందని పేర్కొన్నారు. బిపిసిఎల్ ప్రతినిధులు రాష్ట్రంలో మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం ప్రాంతాలను పరిశీలించారని, వాటిల్లో ఒకచోట ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రీన్ ఎనర్జీ వల్ల రైతులు, గృహావసరాల విద్యుత్ ఖర్చు తగ్గుతుందని తెలిపారు. అలాగే రాష్ట్రంలో కొంతమంది నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వారికి తగు సమయంలో తగు విధంగా సమాధానం చెబుతామని వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి పట్టిన అరిష్టమన్నారు. విజయవాడ వరదల సమయంలో సిఎంఆర్ఎఫ్‌కు గతంలో ఎన్నడూ లేనంతగా రూ.430 కోట్లకుపైగా వచ్చాయని తెలిపారు.

విశాఖ ఉక్కు పై చర్చిస్తున్నాం

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, సెంటిమెంట్‌తో ముడిపడి ఉందని కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ప్లాంటు నిర్వహణ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రెండు సార్లు చర్చలు జరిగాయని, నెలాఖరులోపు పూర్తిస్థాయిలో చర్చించుకుని ఒక నిర్ణయానికి వస్తామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరించకూడదని, నష్టాల నుండి కోలుకుని సుస్థిరంగా నడవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో రెండుసార్లు మాట్లాడినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్లాంటు ఆర్థికస్థితి ఎలా ఉంది, నిర్వహణ ఎలా చేయాలి అనే అంశాలపై నివేదిక తయారు చేయాల్సి ఉందని తెలిపారు. సెయిల్‌కు సొంత గనులున్న విషయాన్ని కేంద్రం దృష్టిలో ఉంచామని, అన్ని అంశాలపై చర్చించుకుని ముందుకు వెడతామన్నారు.

శామ్‌సంగ్ కార్మికులపై ఉక్కుపాదం

- పలువురి అరెస్టు
- నిరసన శిబిరాల తొలగింపు
- సిఐటియు ఖండన

కార్మికులను అరెస్టు చేసేందుకు యత్నిస్తున్న పోలీసులు

చెన్నై : శ్రీపెరంబదూరు శామ్‌సంగ్ యూనిట్‌లో గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్న కార్మికులపై యాజమాన్యం ఉక్కుపాదం మోపింది. మంగళవారం అర్ధరాత్రి శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్మికులపై పోలీసులను ప్రయోగించింది. నిర్బంధాన్ని రుద్దింది. కార్మికులను చెదరగొట్టేందుకు పోలీసులు యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనలు నిర్వహించడానికి ప్రైవేటు స్థలంలో వేసుకున్న నిరసన శిబిరాలను తొలగించడంతో సమస్య మొదలైంది. దీనిని ఆందోళనకారులు ప్రతిఘటించారు. ఈ సందర్భంగా పలువురిని అరెస్టు చేశారు. మంగళవారం అర్ధరాత్రి పోలీసులు కొంతమంది ఆందోళనకారులు ఇళ్ళకు వెళ్ళి వారిలో కొందరిని కస్టడీలోకి తీసుకున్నారు.తమ వేతనాలు పెంచాలని, కొత్తగా ఏర్పాటు చేసుకున్న శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ (ఎస్‌ఐడబ్ల్యుయు)ను గుర్తించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆందోళనకు డిఎంకె మిత్రపక్షాలన్నీ మద్దతు ఇస్తున్నాయి. శామ్‌సంగ్ ఫ్యాక్టరీలో మొత్తంగా 1800మంది కార్మికులు పనిచేస్తుంటే వారిలో వెయ్యి మంది వరకు నిరసనల్లో పాల్గొంటున్నారు. గత నెల 9 నుండి వీరి నిరసన కొనసాగుతోంది.

యూనియన్ ఏర్పాటు హక్కును పరిరక్షించండి

న్యూఢిల్లీ : గత నెల రోజులుగా నిరసన తెలియచేస్తున్న శామ్‌సంగ్ ఉద్యోగులను అరెస్టు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కార్మికులకు గల హక్కును పరిరక్షించాల్సిందిగా తమిళనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ బుధవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. సమ్మె చేస్తున్న శాంసంగ్ కార్మికులతో పాటు సిఐటియు మిగతా 7లో

కోడి ఈతకు ముగ్గురి బలి

- మృతులు తండ్రి, కొడుకులు

ప్రజాశక్తి- దెందులూరు (ఏలూరు జిల్లా)

పందెం కోడికి ఈత నేర్పడానికి చేసిన ప్రయత్నం ముగ్గురి ప్రాణాలను బలిగొంది. ఏలూరు జిల్లా పెదవేగి మండలం కవ్వగుంటలో జరిగిన ఈ సంఘటనలో తండ్రి, ఇద్దరు కొడుకులు మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసుల కథనం ప్రకారం... పెదవేగి మండలం కవ్వగుంటకు చెందిన శెట్టిపల్లి వెంకటేశ్వరరావు (50)కు పందెం కోడి ఉంది. దీనిని ఈత కొట్టించేందుకు సమీపంలోని పోలవరం కాల్వ వద్దకు ఆయన కుమారులు మణికంఠ (16), సాయికుమార్ (13) తీసుకెళ్లారు. కోడిపుంజును తాడు కట్టి నీళ్లలో వదిలి ఈత కొట్టిస్తుండగా ప్రమాదవశాత్తు వారిద్దరూ కాల్వలో పడిపోయారు. వీరిని కాపాడటానికి తండ్రి కూడా కాలువలోకి దూకారు. ముగ్గురు నీటి ఉధృతికి కొట్టుకుపోయారు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా వారి మృతదేహాలు లభ్యమయ్యాయి.

లౌకిక శక్తులకు పాఠాలు

రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై సిపిఎం పొలిట్‌బ్యూరో వ్యాఖ్య

న్యూఢిల్లీ : మంగళవారం వెలువడిన జమ్మూ కాశ్మీర్, హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పరస్పర విరుద్ధమైన ఫలితాలు వెల్లడయ్యాయి. జమ్మూ కాశ్మీర్‌లో ఇండియా బ్లాక్ ఘన విజయం సాధించగా, హర్యానాలో అనూహ్యమైన పరాజయాన్ని చవి చూడాల్సి వచ్చింది. ఈ ఫలితాలు రాబోయే రోజుల్లో బిజెపిపై సాగించే పోరాటంలో లౌకికవాద శక్తులకు విలువైన పాఠాలు అందిస్తున్నాయని సిపిఎం పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. ఆరేళ్ళపాటు కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలన తర్వాత మొదటిసారిగా ఎన్నికైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీని జమ్మూ కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ దాని మిత్రపక్షాలు గెలుచుకున్నాయి. 370వ అధికరణ రద్దు, రాష్ట్ర హోదాను రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడం, నియోజకవర్గాల పునర్విభజనలో కుయుక్తులు, కుతంత్రాలకు పాల్పడడం ద్వారా ప్రజల ప్రజాస్వామ్య ఆకాంక్షలను తుడిచిపెట్టేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిన యత్నాలను తిప్పికొడుతూ జమ్మూ కాశ్మీర్ ప్రజలు విస్పష్టమైన తీర్పునిచ్చారు.

హర్యానాలో, కాంగ్రెస్‌తో జరిగిన గట్టి పోటీలో బిజెపి మెజారిటీ సీట్లను రాబట్టుకోగలిగింది. కానీ కాంగ్రెస్ కన్నా అతి స్వల్పంగా 0.6శాతం ఓట్లు మాత్రమే అధికంగా సాధించింది. సూక్ష్మ స్థాయిలో కుల సమీకరణ, విషపూరితమైన మతోన్మాద ప్రచారం ద్వారా ఈ విజయాన్ని మూటగట్టుకుంది. ప్రజలిచ్చిన ఈ తీర్పుకు కారణమైన ఇతర అంశాలపై కాంగ్రెస్ ఆత్మశోధన చేసుకోవాల్సిన అవసరం వుందని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

ఐదవ సారి కూడా సిపిఎం నేత మహ్మద్ యూసుఫ్ తరిగామిని ఎన్నుకున్నందుకు జమ్మూ కాశ్మీర్‌లోని కుల్గాం నియోజకవర్గ ప్రజలను సిపిఎం అభినందించింది.

ఛార్జీల మోత.. ప్రయాణికులకు వాత..

- ఊపందుకున్న ఆన్‌లైన్ బస్సు రిజర్వేషన్‌లు
- టికెట్‌ల ధరలు పెంచేసిన ప్రయివేట్ ఆపరేటర్లు
- ఆందోళనలో ప్రయాణికులు

3

పదో 'సారీ'!

- కీలక వడ్డీ రేట్లు తగ్గించని ఆర్‌బిఐ

న్యూఢిల్లీ : ప్రస్తుత పండుగ సీజన్‌లో అయినా అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశించిన రుణ గ్రహీతలకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి నిరాశనే మిగిల్చింది. వరుసగా పదో సారి కూడా వడ్డీ రేట్లను హెచ్చు స్థాయిలోనే కొనసాగించాలని నిర్ణయించింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ మానిటరింగ్ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ బుధవారంతో ముగిసింది. అనంతరం ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాతో మాట్లాడుతూ.. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపిసి సభ్యుల్లో ఐదుగురు అనుకూలంగా ఓటు వేశారని ఆయన చెప్పారు. గతంలో 2023 ఫిబ్రవరిలో చివరిసారి రెపో రేటును ఆర్‌బిఐ మార్చింది. మరోవైపు బేసిస్ పాయింట్లు పలు దఫాలు పెంచింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. దసరా సందర్భంగానైనా వడ్డీ రేట్లు తగ్గిస్తుందని వినియోగదారులు ఆశించారు.

ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్

యుపిఐ లైట్ పరిమితి పెంపు

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి ఆర్‌బిఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎలాంటి పిన్ లేకుండానే చెల్లింపులు చేయడానికి ఉపయోగించే యుపిఐ లైట్ వ్యాలెట్ పరిమితిని రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచింది. అదే విధంగా నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (నెఫ్ట్), రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్ (ఆర్‌టిజిఎస్) చెల్లింపుల్లోనూ ఇకపై గ్రహీత పేరు కనిపించేలా నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ బుడమేరు'

- ఆక్రమణలపై మూడు శాఖలతో సర్వే
- రాజధాని నిర్మాణానికి భారీగా రుణ సేకరణ
- పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ వెల్లడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నదులు, చెరువుల ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 'ఆపరేషన్ బుడమేరు' నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి, నగరాల అభివృద్ధి తదితర అంశాలపై వివరించారు. బుడమేరు వాగు తరహాలో ఇకపై రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నష్టం రాకుండా చూసేందుకు కసరత్తు ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటికే నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో అక్రమణల తొలగింపు పక్రియ ప్రారంభమైందన్నారు. ఆపరేషన్ బుడమేరులో భాగంగా నీటిపారుదల శాఖ, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖలతో ఆక్రమణలపై సర్వే నిర్వహిస్తున్నట్లు నారాయణ చెప్పారు. త్వరలోనే సర్వే నివేదికలు అందుతాయని, అనంతరం తదుపరి కార్యాచరణపై నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్యంతో పట్టణాలు, నగరాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. అన్ని పట్టణాల్లో తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలపైనా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 2027 నాటికి అన్ని ప్రాంతాల్లో ఇంటికో కుళాయిని ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పారిశుధ్య నివారణ, మురుగునీటి శుద్ధి కార్యక్రమాలపైనా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

అమరావతిపై ప్రత్యేక దృష్టి

రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఈ అంశాన్ని ప్రత్యేకంగా తీసుకున్నట్లు తెలిపారు. 2027 చివరి నాటికి అన్ని నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ నిర్మాణాలకు గతంలోనే దాదాపు 48 వేల కోట్ల రూపాయల టెండర్లు పిలిచామని, ప్రస్తుతం వాటిని పూర్తిచేసేందుకు ఐదు నుంచి 10 శాతం అధిక వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కాకుండా హడ్కో, ప్రపంచబ్యాంకు, జైకా, ఎఐబిపి నుంచి రుణాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.



ఐకానిక్ టవర్లలోనే సిఎం కార్యాలయం

కొత్తగా నిర్మించే ఐకానిక్ టవర్లలోనే సిఎం కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. మొత్తం ఐదు భారీ టవర్లను నిర్మించనున్నామని, అందులో ముఖ్యమంత్రి ఉండే టవర్‌లో 54 అంతస్తులు ఉంటాయని చెప్పారు. మిగిలిన టవర్లలో 46 అంతస్తులు ఉంటాయన్నారు. సచివాలయానికి సంబంధించిన కార్యదర్శులు, అధికారులతో పాటు, అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు కూడా ఈ టవర్లలోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల పనుల కోసం వచ్చే వారికి ఎక్కడెక్కడో తిరిగే శ్రమ తప్పుతుందన్నారు. వీటి నిర్మాణాలను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

వరదల నివారణకు నెదర్లాండ్స్ డిజైన్లు

రాజధాని ప్రాంతంలో వరదలను నివారించడానికి, నీటి ఒత్తిడిని తట్టుకునేందుకు నెదర్లాండ్స్ సిఫార్సులు, డిజైన్లను అమలు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. దీనికోసం 200 సంవత్సరాల నాటి వరద డేటాను అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. ఈ డిజైన్లు నెలాఖరులోగా ఖరారవుతాయన్నారు. వీటిలో ఆరు రిజర్వాయర్ల నిర్మాణం, వరద నీరు ఎక్కువగా వచ్చినా తట్టుకునే నిల్వ సామర్థ్యం వంటివి కూడా ఉంటాయని చెప్పారు.అమరావతి నిర్మాణానికి సంబంధించి పాత టెండర్లను రద్దు చేసి, కమిటీ నివేదిక మేరకు కొత్తగా పిలువనున్నట్లు తెలిపారు. నెలాఖరులోగా ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని, డిసెంబర్‌లోగా కొత్త టెండర్లను ఖరారుచేసి జనవరి నుంచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ధరల పెరుగుదల నిజమే

- తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం
- కందిపప్పు కొరత నివారిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన విషయం నిజమేనని, దీనికి సాగు, దిగుబడి తగ్గిందా, లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయనే అంశాలను పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఢిల్లీ పర్యటన అనంతరం ఉండవల్లి చేరుకున్న ఆయన తనను కలిసిన మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ధరలు తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. రేషన్ డిపోల్లో కందిపప్పు సరఫరా పదిశాతం కూడా లేదనే అంశాన్ని సిఎం వద్ద ప్రస్తావించగా దీనిపైనా వర్కవుట్ చేస్తామని, తక్కువగా సరఫరా అయిందనే విషయం తన దృష్టిలోనూ ఉందని తెలిపారు. పండుగ రోజుల్లో కందిపప్పు ధరలు పెరిగి సామాన్యులకే ఇబ్బందేనని చెప్పగా సమస్యను పరిష్కరిస్తామని, అధికారులతో మాట్లాడి ఎటువంటి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని తెలిపారు.

విజయవాడలోని దుర్గగుడి వద్ద మీడియాతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

నామినేటెడ్ పోస్టుల ప్రక్రియ జరుగుతోందని, పార్టీకంటే మీడియాకే దీనిపై ఎక్కువ ఆసక్తి ఉందన్నారు.

వారందర్నీ పక్కన పెట్టలేం..

వేర్వేరు డిపార్టుమెంట్లలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారే ఉన్నారని ఓ మీడియా ప్రతినిధి ప్రస్తావించగా ఆ విషయం తన దృష్టిలో ఉందని, గత ప్రభుత్వం వారిమెడపై కత్తిపెట్టి పనిచేయించిందని, అందువల్లే వారు అలా తయారయ్యారని అన్నారు. అటువంటి వారందరికీ పోస్టింగులు ఇవ్వకుండా పక్కన బెట్టుకుంటే పోతే పరిపాలన సాగదని చెప్పారు. అప్పట్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరించి ముందుకు వెళ్లడమే పాలనాదక్షతని అన్నారు. గత పాలనలో ఉన్నారనే పేరుతో అటువంటి వారందరినీ తీసుకుంటూ పోతే అధికారులు మిగలరని, పాలన సాగదనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇష్టం వచ్చినట్లు శిక్షించనూ లేమని తెలిపారు. అయితే ఎక్కువగా పూసుకున్న నలుగురు ఐపిఎస్ అధికారులను సస్పెండ్ చేశామని, గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని చెప్పారు. కార్యకర్తలకు తమ ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని, తాను స్వయంగా వినతులు తీసుకుంటున్నానని, అధికారులతో సమీక్షిస్తున్నానని చెప్పారు. అలాగే మంత్రి లోకేష్ కూడా నిరంతరం కార్యకర్తలు అందుబాటులో ఉంటున్నారని వివరించారు.

చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ పోతామని అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎవరికి వారే యజమానులుగా ఇష్టారాజ్యంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారిపై తగు సమయంలో తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకోవాలి

- ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)



విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ ఎం రాజశేఖర్ కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 1336వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో ఐఎన్‌టియుసికి చెందిన వివిధ విభాగాల నుంచి ఉద్యోగులు, కార్మికులు కూర్చున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. విశాఖ స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తు అత్యద్భుతంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వం కావాలనే నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి సమస్యలు వివరించామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్.రామారావు, డి.ఆదినారాయణ, వర్నాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నేత గోవిందరావుకు మాతృవియోగం

ప్రజాశక్తి - కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా)

మహాలక్ష్మి (ఫైల్)

సిపిఎం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు మాతృమూర్తి మహాలక్ష్మి (87) బుధవారం వేకువజామున మృతి చెందారు. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో రాగోలులోని జెమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమించడంతో మృతి చెందారు.

ఆమె అంత్యక్రియలు స్వగ్రామం కోటబొమ్మాళి మండలం జగన్నాథపురంలో నిర్వహించారు. మహాలక్ష్మికి కుమారులు గోవిందరావు, రామారావు, కుమార్తెలు పద్మావతి, ధనలక్ష్మి, శర్వాణి ఉన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, కె.మోహనరావు, జి.సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు కె.నాగమణి, పి.తేజేశ్వరరావు, ప్రజా, కార్మికసంఘాల నాయకులు, కార్యకర్తలు మహాలక్ష్మి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మహాలక్ష్మి మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అటవీ అభివృద్ధి సంస్థ ఎండిగా రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, సిజిఎంలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. విసి, ఎండిగా రాజేంద్రప్రసాద్ కజూరియాను, సిజిఎంగా ఎం రేవతిని నియమిస్తూ జివో 81ను రాష్ట్ర అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము బుధవారం విడుదల చేశారు. ఇప్పటి వరకు ఎండి పదవిలో పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అజయ్‌కుమార్ నాయక్‌ను, సిజిఎంగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ శ్రీశరవణన్‌ను రిలీవ్ చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

జ్యోత్స్నకు అశ్రునివాళి

భౌతికకాయాన్ని సందర్శించిన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు

ప్రజాశక్తి- విజయవాడ

రాజస్థాన్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గుళ్లపల్లి జ్యోత్స్నకు బుధవారం పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు నివాళులర్పించారు. ఆమె భౌతికకాయం ముంబయి నుండి విమానంలో బుధవారం ఉదయం 7.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. జ్యోత్స్న భర్త, ఐలు అఖిల భారత వర్కింగ్ ప్రెసిడెంట్, ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ కూడా ఈ విమానంలో వచ్చారు. అనంతరం అక్కడి నుండి భౌతికకాయాన్ని విజయవాడలోని సీతారాంపురం సన్‌రైజ్ ఆస్పత్రి పక్కవీధిలోగల జ్యోత్స్న స్వగృహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, పలువురు న్యాయవాదులు అంబులెన్స్‌లో తీసుకొచ్చారు. భౌతికకాయం పై ఐద్వా, సిపిఎం పతాకాలను కప్పి ప్రజల సందర్శనార్థం ఉంచారు.

సిపిఎం నేతలు, ఎంఎల్ఎల నివాళి

జ్యోత్స్న భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, బి.తులసీదాస్, మంతెన సీతారాం, డి.రమాదేవి, కె.సుబ్బరావమ్మ, పార్టీ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి, జయరాం, ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, ఎంఎల్ఎలు గద్దె రామమోహనరావు, బొండా ఉమామహేశ్వరరావు, బోడే ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ తదితరులు ఆమె భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలు జాతీయ ఉపాధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు, బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి, ఎపి హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ కె.చిదంబరం తదితరులు జ్యోత్స్న భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.

జ్యోత్స్న భౌతికకాయంపై పూలమాలవేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, చిత్రంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, డి.రమాదేవి తదితరులు

జ్యోత్స్న భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఆమె భర్త సుంకర రాజేంద్ర ప్రసాద్, పెద్ద కుమారుడు అశీష్

జోత్స్న భర్త సుంకర రాజేంద్ర ప్రసాద్, కుమారులు అశీష్, అనీష్, కోడళ్లు ప్రీతి, శాయి ప్రశాంతి తదితరులకు సానుభూతి తెలియజేశారు.

నేడు ఎన్ఆర్ఐ ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత

జ్యోత్స్న భౌతికకాయాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు అప్పగిస్తామని కుటుంబసభ్యులు తెలిపారు. ఇంటి వద్దకే మెడికల్ కళాశాల వైద్య సిబ్బంది వచ్చి తీసుకెళ్లనున్నారని చెప్పారు.

మద్యం షాపులకు 57,325 దరఖాస్తులు

- ఇప్పటికే ఖజానాకు రూ.1146 కోట్లు
- మరో రెండు రోజులు గడువు పెంపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నూతన మద్యం పాలసీలో భాగంగా నోటిపై చేసిన 3,396 మద్యం షాపులకు దరఖాస్తుల ప్రక్రియ రెండు రోజులుగా ఊపందుకుంది. ఈ నెల 9 వరకు 57,325 దరఖాస్తులు అందాయి. మంగళ, బుధ రెండు రోజుల్లోనే 37 వేల పైచిలుకు దరఖాస్తులు అందడం విశేషం. దీంతో నాన్ రిఫండబుల్ డిపాజిట్ రూపంలో రూ.1,146 కోట్లు ప్రభుత్వ ఖజానాకు జమ అయ్యాయి. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 113 షాపులకు 4,399, అత్యల్పంగా ఎఎస్ఆర్ జిల్లాలో 40 షాపులకు 803 దరఖాస్తులు అందాయి.

కాగా ఎక్సైజ్ శాఖ తొలుత విడుదల చేసిన నోటిఫికేషన్‌లో మద్యం షాపులకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 9వ తేదీగా నిర్ణయించారు. తాజాగా గడువును ఈ నెల 11 వరకు పెంచుతూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. 11వ తేదీ సాయంత్రం 7 గంటల వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారు. 12, 13 తేదీల్లో దరఖాస్తుల పరిశీలన, ఎంపిక చేసిన ప్రదేశాలలో డ్రా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తారు. ఇదే నెల 14న డ్రా నిర్వహించి, షాపుల నిర్వాహణకు ఎంపికైన వారి వివరాలను వెల్లడిస్తారు. 16వ తేదీ నుంచి నూతన విధానంలో ప్రైవేటు మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయి. అయితే ఈ నెల 15 వరకు ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మద్యం షాపులు నిర్వహించనున్నారు.

గుంటూరు మార్కెట్ షాపుల ఖాళీ నోటీసులపై నేడు విచారణ

ప్రజాశక్తి, అమరావతి

గుంటూరు సిటీలోని కొరిటెపాడు కూరగాయల మార్కెట్లో షాపుల్ని ఖాళీ చేయాలంటూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ (జీఎంసీ) ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేయనుంది. జీఎంసీ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ చిరు వ్యాపారులు, చేతివత్తుల వెల్‌ఫేర్ అసోసియేషన్, ఇతర వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. షాపులను ఖాళీ చేయాలంటూ గత నెల 26న నోటీసులను రద్దు చేయాలని, తుది ఉత్తర్వులు జారీ చేసేలోగా స్టే ఇవ్వాలని కోరారు. ఇందులో ప్రతివాదులుగా మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి, జీఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్లను పేర్కొన్నారు. తాము 2004 నుంచి తాము కొరిటెపాడు లైబ్రరీ సెంటర్ రోడ్డు వెంబడి బండ్లపై కూరగాయల అమ్మకాలు చేస్తున్నామని, తాము జీఎంసీకి పన్ను కూడా కడుతున్నామని పేర్కొన్నారు. ఆ తర్వాత కూరగాయల మార్కెట్లో తమకు షాపులకు లీజుకు కేటాయిస్తే సొంత డబ్బుతో నిర్మాణాలు చేసుకున్నామని వివరించారు. 2004%-%05 నుంచి జీఎంసీ ఒక్కో షాపుకు నెలకు రూ.2350 లీజు చెల్లించేలా అగ్రిమెంట్ జరిగిందన్నారు.

కొంత సొమ్ము వసూలు చేసి షాపులను క్రమబద్ధీకరణకు జీఎంసీ 2009-10లో తీర్మానం చేసిందన్నారు. పాతికేళ్లు పూర్తయినందున ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చిందని, వాస్తవానికి 25 ఏళ్లు పూర్తి కానప్పటికీ షాపులను ఖాళీ చేయాలని కోరడం అన్యాయమన్నారు.

రూ.601 కోట్లు వరద పరిహారంగా చెల్లించాం

- మంత్రి అనగాని

ప్రజాశక్తి, అమరావతి బ్యూరో:

రాష్ట్రంలోని వరద బాధితులకు రూ.602 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉండగా ఇప్పటికే రూ.601 కోట్లు చెల్లించినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 4.06 లక్షల మందికి ఈ పరిహారం అందజేశామన్నారు. వరద నష్టంపై అంచనా కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు మంత్రులు వంగలపూడి అనిత, పి.నారాయణతో కలిసి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వరద పరిహారానికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జగన్ విరాళంగా ప్రకటించిన రూ.కోటి ఎవరికిచ్చారో తెలియదన్నారు. కొవ్వొత్తులు, జనరేటర్లు, విద్యుత్ తదితర వాటిపై చేసిన ఖర్చు రూ.23 లక్షలని, అయితే ఆ మొత్తాన్ని వైసిపి నేతలు రూ.23 కోట్లు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అలాగే ఎన్టీఆర్ జిల్లాలో బాధితుల సహాయార్థం పునరావసం, ఆహారం, పారిశుధ్యం, తాగునీటి సరఫరాలకు సంబంధించి రూ.139.44 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ మాట్లాడుతూ వరద పరిహారం రూ.601 కోట్లలో రూ.534 కోట్లు దుర్వినియోగం అయ్యాయంటూ మాజీ సిఎం తన పత్రికలో కథనాలు రాయించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర హోంమంత్రి అనిత మాట్లాడుతూ దాతలు తమ విరాళాలను చెక్కులు, డిడిల రూపంలో అందించినందున వీటన్నింటికీ జమ చేయాల్సివుందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ స్పెషల్ సిఎస్ ఆర్‌పి సిసోడియా, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో టిసిఎస్

టాటాసన్స్ చైర్మన్‌తో మంత్రి లోకేష్ భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖపట్నంలో టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టిసిఎస్) పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేసింది. టాటా సన్స్ చైర్మన్ ఎం చంద్రశేఖరన్‌తో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబయిలోని టాటా సన్స్ కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, టాటా గ్రూప్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశ నిర్ణయాలను బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, విశాఖలో ఐటీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి లోకేష్ వివరించగా వైజాగ్‌లో తమ కేంద్రాన్ని నెలకొల్పి 10 వేల ఉద్యోగాలు కల్పిస్తామని టాటా గ్రూప్ ప్రకటించింది. ఎలక్ట్రికల్ వెహికల్స్ (ఇవి), ఎయిరోస్పేస్, స్టీల్, హోటల్స్, టూరిజం రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు పరిశీలిస్తామని వివరించింది. టాటా గ్రూప్ నిర్ణయం పట్ల లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదంతో ప్రఖ్యాత కంపెనీలను ప్రభుత్వం స్వాగతిస్తోందని తెలిపారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు టిసిఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ పెట్టుబడి తొలి అడుగు కానుందని హర్షం వ్యక్తం చేశారు.

వరద సాయంపై విషం కక్కుతున్న జగన్

వరద సహాయక చర్యలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విషం కక్కుతున్నారని మంత్రి లోకేష్ విమర్శించారు. వరద ప్రాంతాల్లో కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకు రూ.23 కోట్లు అంటూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరద బాధితులకు ఒక్క వాటర్ ప్యాకెట్ గానీ బిస్కెట్ ప్యాకెట్ గానీ జగన్ పంపిణీ చేయలేదని పేర్కొన్నారు. జగన్ పాలనలో వెలుబడిన చీకటి జీవోలు, చీకటి లెక్కలు తమ ప్రభుత్వానివి కాదని తెలిపారు. అన్నీ పారదర్శకంగా ఉన్నాయని ఖర్చుల లెక్కలు వెల్లడించారు.

జెన్‌కో డైరెక్టర్ల నియామకానికి మార్గదర్శకాలు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జెన్‌కోలో డైరెక్టర్ల నియామకానికి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ మేరకు జివో 36ను ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ బుధవారం విడుదల చేశారు. ఆర్థిక-వాణిజ్య, థర్మల్, హైడల్, కోల్-లాజిస్టిక్, హెచ్ఆర్-ఐఆర్ డైరెక్టర్ల నియామకానికి సంబంధించిన అర్హతలు, అనుభవం వివరాలను పొందుపరిచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో గానీ, ప్రభుత్వ రంగ సంస్థలో గానీ 25 ఏళ్ల పాటు పనిచేసినవారు ఈ పోస్టులకు అర్హులుగా తెలిపారు.

టిడిపిలో చేరిన మోపిదేవి, మస్తాన్‌రావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజ్యసభ మాజీ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు టిడిపిలో చేరారు. ఇటీవల వీరిద్దరూ వైసిపికి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బుధవారం వీరిద్దరూ ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో ఆయన సమక్షంలో టిడిపిలో చేరారు. చంద్రబాబు ఇరువురికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల మంత్రులు పి నారాయణ, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి 'గుడ్ బుక్'

- పార్టీ కోసం కష్టపడేవారి వివరాల నమోదు
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి పార్టీకి మంచి చేసిన వారిని, కష్టపడేవారిని గుర్తించి వారి వివరాలను 'గుడ్ బుక్'లో రాసుకుంటున్నామని మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి రాగానే 'గుడ్ బుక్'లో నమోదైనవారికి తప్పకుండా అవకాశాలు, ప్రమోషన్లు ఉంటాయని చెప్పారు. తాడేపల్లిలో క్యాంపు కార్యాలయంలో బుధవారం మంగళగిరి నియోజకవర్గ కార్యకర్తలతో జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌బుక్ మెయిన్‌టైన్ చేయడం అనేది ఏమైనా పెద్ద పనా ? ఎప్పుడు లేని దుష్ట సాంప్రదాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. చంద్రబాబు చెప్పినవన్నీ మోసాలు, అబద్ధాలేనని, మోసం వల్ల ప్రజల కోపం నుంచి పుట్టే ఓటు వెల్లువతో చంద్రబాబుకి సింగిల్ డిజిట్ కూడా రాని పరిస్థితి వస్తుందన్నారు. అధికారం లేకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మనిషి వ్యక్తిత్వం బయటకు వస్తుందన్నారు. ఇలాంటి సమయంలోనే కష్టాలుంటాయని, ఆ కష్టాల నుంచే నాయకులు పుడతారని ఆయన చెప్పారు. నాలుగు నెలలుగా రాష్ట్రంలో పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయన్నారు. మంగళగిరిలో ప్రత్యేక పరిస్థితుల రీత్యానే వేమారెడ్డిని నియోజకవర్గ ఇన్‌ఛార్జీ నియమించినట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలకు వేమారెడ్డి భరోసా కల్పించి తోడుగా ఉంటారనే విశ్వాసముందన్నారు.

పేపర్ బ్యాలెట్‌లోకి వెళ్లడం మంచిది : వైఎస్ జగన్ ట్వీట్

పేపర్ బ్యాలెట్ విధానం పునరుద్ధరించాలని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. హర్యానా ఎన్నికల ఫలితాలపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా హర్యానా ఎన్నికల ఫలితాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే హర్యానాలో కూడా ఎన్నికల ఫలితాలు ప్రజలను గందరగోళానికి గురి చేశాయని చెప్పారు. అమెరికా, యూరప్, యుకె, కెనడా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జపాన్, నార్వే, డెన్మార్క్, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్‌లో పేపర్ బ్యాలెట్‌ను ఉపయోగిస్తున్నాయని, మనం కూడా పేపర్ బ్యాలెట్‌లోకి వెళ్లడం మంచిదని ఆయన పేర్కొన్నారు.

గ్రీవెన్స్‌లో సమస్యలకు పరిష్కారం

- సంధ్యారాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజల సమస్యల పరిష్కారంలో తాము ముందుకెళ్తున్నామని, దీనిని వైసిపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. టిడిపి కార్యాలయానికి అర్జీతో వెళ్తే సమస్యకు పరిష్కారం ఖాయమన్న విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. టిడిపి ఉపాధ్యక్షురాలు పనబాక లక్ష్మీతో కలిసి ఆమె టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . విజయవాడలో వచ్చిన వరదాల్లో 12 రోజుల పాటు నగరంలోనే ఉంటూ ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చారని ఆమె చెప్పారు. దీనిపై కూడా వైసిపి నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా దసరా సందర్భంగా ఈ నెల 11 నుంచి 13 వరకు గ్రీవెన్స్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు టిడిపి కార్యాలయం కార్యదర్శి అశోక్ బాబు తెలిపారు. తిరిగి 14 నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

సమిష్టి కృషితోనే పర్యావరణ కాలుష్యానికి అడ్డుకట్ట

- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కాలుష్య నియంత్రణ మండలి వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలు, పరిశ్రమల యాజమాన్యాలు, ప్రభుత్వం ఇలా ప్రతి ఒక్కరి భాగస్వామ్యపక్షాల సమిష్టి కృషితోనే పర్యావరణాన్ని రక్షించుకోగలమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖలకు కూడా మంత్రిగా ఉన్న ఆయన విజయవాడలోని ఒక ప్రయివేటు హోటల్‌లో బుధవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యాన పర్యావరణ కాలుష్య నియంత్రణ అంశంపై వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ రంగంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పరిశ్రమలు దేశాభివృద్ధితో పాటు భావితరాలకు చక్కటి పర్యావరణం అందించడాన్ని కూడా బాధ్యతగా గుర్తించాలని సూచించారు. పరిశ్రమల్లో ఇటీవల కాలుష్యం, ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య నివారణకు, ప్రమాదాల అడ్డుకట్టకు తక్షణమే మార్గాలను అన్వేషించాలని కోరారు. విశాఖపట్నం, ఇతర ప్రాంతాల్లో తీవ్రమవుతున్న పర్యావరణ కాలుష్యం విషయంలో శాశ్వతమైన పరిష్కారం కోసం సర్వామోద విధానాలు అందుబాటులోకి తీసుకోరావాలని నిపుణులు ఈ దిశగా కృషి చేయాలని కోరారు. ప్రధానంగా జల, వాయు కాలుష్యాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. భావి తరాలకు భవిష్యత్తు లేకుండా చేసే అభివృద్ధి సరికాదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణాన్ని కాపాడుకోవడం, అభివృద్ధిపథంలో ముందుకు సాగడం రెండూ కీలకమైనవేనని ఆయన చెప్పారు. దీనికి తగిన మార్గాలను అన్వేషించాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కావాలని, అభివృద్ధి అవసరమైన తరుణంలో పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో సాధ్యమైనంతగా కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వేగవంతమైన అభివృద్ధికి దోహదం చేసేటువంటి కాలుష్య రహిత పరిశ్రమలు, వాటి విధివిధానాల రూపకల్పనకు నిపుణులు, మేధావులు విలువైన సూచనలు అందించాలని చెప్పారు. పర్యావరణ కాలుష్య నియంత్రణలో వివిధ స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జిఒలు) చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన అన్నారు.

ఎన్‌జిఒల సేవలను ఇక ముందు కూడా కాలుష్య నియంత్రణ మండలి వినియోగించుకుంటుందని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి అంటే పరిశ్రమలకు వ్యతిరేకం అనే భావనలో ఉండొద్దని, సాధ్యమైనంత వరకు పర్యావరణ హిత పరిశ్రమలను ప్రోత్సహిద్దామని చెప్పారు. ఈ కార్యక్రమం లో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి కృష్ణయ్య, ఎపిఐఐసి డైరెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ కాలుష్య నియంత్రణ వర్క్‌షాప్‌ను ప్రారంభించి ప్రసంగిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

బేవరేజ్ హమాలీల కూలి రేట్లు పెంచాలి

- జాయింట్ యాక్షన్ కమిటీ

ప్రజాశక్తి, అమరావతి బ్యూరో:

బేవరేజ్ సంస్థ హమాలీలకు కూలి రేట్లను వెంటనే పెంచాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌బిసిఎల్) ఎండి నిశాంత్ కుమార్‌ను ఎపిఎస్‌బిసిఎల్ అండ్ ఐఎంఎఫ్ఎల్ డిపో హమాలీస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఉమామహేశ్వరావు, ఎస్ వెంకటసుబ్బయ్య, వి కొండలరావు, లోకేష్ ఆ సంస్థ కార్యాలయంలో కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 29 డిపోలలో 2,145 మంది కార్మికులు పని చేస్తున్నారని, వీరందరికీ 2023 నవంబరు నుంచి కూలి రేట్లు పెంచి అమలు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం ఈ విషయాన్ని విస్మరించిందని తెలిపారు. ప్రస్తుతం కూలి రేట్లు ఒక పెట్టెకు రూ.7.35 చెల్లిస్తున్నారని ఈ మొత్తాన్ని రూ.9కి పెంచాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ అమలులోకి వచ్చిన అనంతరం కూలి రేట్ల పెంపుపై సానుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చారు.

సరస్వతి దేవి అలంకరణలో దుర్గమ్మ

కుటుంబ సభ్యులతో కలిసి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

అమ్మవారి సేవలో సిఎం చంద్రబాబు కుటుంబం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, వన్‌టౌన్, విజయవాడ
విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో దుర్గమ్మకు పట్టు వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి సమర్పించారు. ఆయనకు దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వాహణాధికారి కెఎస్.రామారావు, ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. పండితులు వేదాశీర్వచనం అందజేశారు. దర్శనం అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ ఈ ఏడాది వినూత్నంగా సేవా కమిటీ సభ్యులను నియమించి యాత్రికులకు సేవలందించామని తెలిపారు.

సందర్శకులకు సౌకర్యాలు, ఏర్పాట్లపై కలెక్టర్ సృజన, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు నిరంతర పర్యవేక్షించారు. మీడియా పాయింట్ వద్ద కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం తెల్లవారుజామును 12.50 గంటల నుంచే భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించామని తెలిపారు. మూలా నక్షత్రం రోజు రద్దీ దృష్ట్యా సందర్శకులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, మున్సిపల్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ నాటి నుండి పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

దుర్గమ్మను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన కుమార్తె ఆద్యతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కూడా దుర్గమ్మను దర్శించారు. వారికి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. పవన్ కల్యాణ్‌కు దేవాదాయ శాఖ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు.

'ముదివేడు' నిర్వాసితులకు నష్టపరిహారం : సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్
ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. భూములు, ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఐదు సెంట్ల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.25 లక్షలు, డికెటి భూములకు పరిహారం, భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.ఐదు లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. నిర్వాసితులతో కలసి అన్నమయ్య జిల్లా ముదివేడు రిజర్వాయర్ ప్రాంతంలో సిపిఎం నాయకులు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ముదివేడు రిజర్వాయర్ నిర్మించాలని తలపెట్టి అనేక అవకతవకలకు పాల్పడి రైతులను ముంచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముంపునకు గురయ్యే భూములు, ఇళ్లు గుర్తించడం కోసం సిపిఎం పోరాటం ఫలితంగా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి, అవార్డు కూడా ప్రకటించిందని గుర్తుచేశారు. దాదాపు 780 ఎకరాల భూములకు రూ.108 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని ప్రకటించినా అమలుకు నోచుకోలేదని తెలిపారు. ముదివేడు రిజర్వాయర్ వల్ల కురబలకోట, బి.కొత్తకోట మండలాల పరిధిలోని ఐదు గ్రామాలు పూర్తిగా మునిగిపోతున్నాయన్నారు. నిర్వాసితులకు న్యాయం చేయని పక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేశారు. సమస్య పరిష్కారం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర, ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల సంఘం నాయకులు బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఓటరు నమోదును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
వచ్చే ఏడాది జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని, విద్యావంతులు చైతన్యవంతంగా వ్యవహరించి తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కేంద్రాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి విజయ్ కుమార్‌తో కలిసి లక్ష్మణరావు బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు చేసుకోవాలని, నవంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత ఆరేళ్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పెన్షనర్లు, ఉపాధ్యాయులు, రైతులు, కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తాను చేసిన పోరాటాలు, సాధించిన ఫలితాలు ఆయా వర్గాలకు మేలు చేశాయన్నారు. అనేక ఉద్యమాలలో పాల్గొని అరెస్టు అయినట్లు గుర్తు చేశారు. శాసన మండలిలో ప్రజావాణిని వినిపించామని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి మాట్లాడుతూ.. ప్రజా, కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై పోరాడే పిడిఎఫ్ అభ్యర్థికే యుటిఎఫ్ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్, సహాధ్యక్షులు ఎం.మోహనరావు, కోశాధికారి జె.వాల్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల కోసం ప్రత్యేక యాప్

- శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
క్రీడాకారుల భవిష్యత్తే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)కు ముఖ్యమని ఆ సంస్థ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు శాప్ చర్యలు చేపట్టనుందని, ఇందుకోసం త్వరలోనే ప్రత్యేకంగా ఒక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన చెప్పారు. శాప్ ఎండి పిఎస్ గిరీషాతో కలిసి విజయవాడలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. శాప్ ఆస్తులను పరిరక్షించేందుకు వాటి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామని చెప్పారు. క్రీడాకారుల నమోదు ప్రక్రియ మొదలుకొని పతకాలు, ధ్రువపత్రాల జారీ, ప్రోత్సహకాలు ఇలా ప్రతి విషయంలోనూ ఎటువంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఆధార్ అధారిత యాప్‌లో ఈ వివరాలన్ని పొందుపర్చనున్నామని చెప్పారు. క్రీడాకారులకు ప్రయోజనాలు చేకూర్చడమే లక్ష్యంగా యాప్‌లో అన్ని సదుపాయాలు ఉండేలా చూస్తామని చెప్పారు. ఈ సమావేశంలో శాప్ టిఎస్ఒ రమణమ్మ, ఇఇ సిద్ధయ్య, ఎస్ఒలు మహేష్, కోటేశ్వరరావు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో
ఓ.ఎస్.నెంబర్. 514 / 2023
బిట్వీన్:
ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ,
రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ. ... వాది
మరియు
[illegible]
(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)
వాయిదా తేది : 10.11.2024
ఇట్లు
కునుకు రాజశేఖర్,
వాది తరుపు అడ్వకేట్,
గాంధీ నగర్, విజయవాడ-520003

ప్రయాణికులపైన ప్రయివేటు వాత..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి
దసరా పండుగ రద్దీ ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుంతోంది. ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు యాజమాన్యాలు ప్రజల ప్రయాణ అవసరాలను అవకాశంగా తీసుకొని యథేచ్ఛగా నిలువు దోపిడీ చేస్తున్నాయి. ఉపాధి కోసం ఇతర పట్టణాల్లో స్థిరపడిన వారు పండుగల నేపథ్యంలో తిరిగి తమ స్వస్థలాలకు రావడం పరిపాటి. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ రిజర్వేషన్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే రైళ్ల రిజర్వేషన్లు ఖాళీలు లేవు. ప్రయివేట్ బస్సులలో రిజర్వేషన్‌ల కోసం ప్రయాణికులు ఆపరేటర్లను ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 300లకుపైగా ప్రయివేట్ ఆపరేటర్లు ఉన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు తదితర ముఖ్య పట్టణాలకు బస్సుల రాకపోకలకు టికెట్లను విక్రయిస్తుంటారు. ఈ బస్సులన్నీ కాంట్రాక్టు క్యారేజీ కావటంతో ఫిక్స్‌డ్ ఛార్జీల నిబంధనలు వర్తించవు. దీంతో డిమాండ్ ఆధారంగా ప్రయివేట్ ఆపరేటర్లు అమాంతం ధరలు పెంచేశారు. ప్రయివేట్ బస్సుల ఆపరేటర్లపై పర్యవేక్షణ కొరవడడంతో ప్రయాణికుల జేబులకు చిల్లు పడుతోంది. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం- కాకినాడకు సాధారణ ఛార్జీలు రూ.750 కాగా.. ప్రస్తుతం రూ.1500కు పెంచారు. స్లీపర్ రూ.1000 నుంచి ఒక్కసారిగా రూ.2000కు చేరింది. ఎసి స్లీపర్‌కు రూ.2500 వరకు వసూలు చేస్తున్నారు.

ఎసి స్లీపర్ రిజర్వేషన్‌కు రూ.2500

ఎసి స్లీపర్ ఒక్కొక్క టికెట్టుకు రూ.2500 డిమాండ్ చేస్తున్నారు. సాధారణ రోజుల్లో ఈ టికెట్టు ధర రూ.1500 మాత్రమే. ఒక్కసారిగా వెయ్యి రూపాయలకు పెంచారు. మా కుటుంబ సభ్యులకు హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరానికి టికెట్లు బుక్ చేశాను. నాలుగు టికెట్లపై రూ.4 వేల భారం పడింది.
కె.రామారావు, విశ్రాంత ఉద్యోగి,
ఆర్యాపురం, రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు ఆర్‌టిసి ఛార్జీ రూ.350 కాగా ప్రయివేటు బస్సులకు రూ.1000 చెల్లించాల్సి వస్తోంది. రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్నానికి ఆర్‌టిసి ఛార్జీలు రూ.440 కాగా, ప్రయివేట్ ట్రావెల్స్ రూ.1500 వసూలు చేస్తున్నాయి. ఒక్కొక్క టికెట్టు ధరకు అదనంగా మూడు రెట్లు వసూలు చేయడంతో ఒక కుటుంబంపై రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు భారం పడుతోంది. ఎసి స్లీపర్ బస్సులకు రూ.10 వేల వరకూ అదనపు భారం పడుతోంది. ఛార్జీల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గవర్నర్‌పేట బ్రాంచి : 27-18-85 కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ - 520002

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST
డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీమతి విజయదుర్గ పువ్వుల (అప్లికెంట్), డోర్ నెం. 16-399 సి, చౌదరిపేట, కెటిఆర్ కాలేజీ ఎదురుగా, జగన్నాధపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. **2) శ్రీ పువ్వుల ప్రసాద్ (కో-అప్లికెంట్),** డోర్ నెం. 16-399 సి, చౌదరిపేట, కెటిఆర్ కాలేజీ ఎదురుగా, జగన్నాధపురం, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. **3) విజయ్ కిరణ్ కుమార్ మీగడ (హామీదారు),** డి.నెం. 6-291, కొండయ్య మిల్ వీధి దగ్గర, బంటుమిల్లి రోడ్డు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301.

నేచర్ ఆఫ్ లిమిట్	ఋణ మంజూరు (లక్షల్లో)	ది. 13-09-2024 నాటికి బకాయి మొత్తము (రూ.)
Housing Loan 012630100028155	Rs. 22,00,000/-	Rs 16,84,662.34

ప్రాథమిక హామీ : ఆస్తి : షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్స్ ఏరియా, గుణదల సబ్ రిజిస్ట్రి, కోళ్ళఫారం రోడ్డు ఎస్ఇఆర్ సెంటర్, ప్రసాదంపాడు, విజయవాడ, ఆర్.ఎస్.నెం. 88/1, సమీప డోర్ నెం. 6-64 వద్ద మొత్తం 387 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు నిర్మించిన 'శ్రీ లక్ష్మి సాయి టవర్స్' నందు అవిభక్త వాటా 25.5 చ॥గ॥ల స్థలంతో పాటు ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-2కి చెందిన నివాస ఫ్లాట్. **ఆస్తికి హద్దులు : తూర్పు :** 15 అ॥ వెడల్పు రోడ్డు ఒక పార్ట్, ఆకుల వెంకట కృష్ణారావు గారి ఆస్తి ఒక పార్ట్, **దక్షిణం :** ఆలా వెంకాయమ్మ గారి ఆస్తి ఒక పార్ట్ మరియు తిరుమలగిరి లక్ష్మిప్రసాద్ గారి ఆస్తి ఒక పార్ట్, **పడమర :** చాలాది వెంకట భారతి గారి ఆస్తి ఒక పార్ట్ మరియు సప్పా శంకర ప్రసాద్ గారి ఆస్తి ఒక పార్ట్, **ఉత్తరం :** జాలాది కృష్ణ కుమారి గారి ఆస్తి ఒక పార్ట్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి.
షెడ్యూల్ - బి : ఆంధ్రప్రదేశ్, విజయవాడ, ప్రసాదంపాడు వద్ద శ్రీ లక్ష్మీ సాయి టవర్స్ నందు ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-2. **ఆస్తికి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-1, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** మెట్లు.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **Housing Loan / ఖాతా క్రింద మా గవర్నర్‌పేట బ్రాంచి (01451)** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 13-09-2024 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 13-09-2024 నుండి తదుపరి నెలవారీ వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
తేదీ : 05-10-2024 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖ వేదికగా మారిటైం ఎక్సర్‌సైజ్ మలబార్ 2024 విన్యాసాలు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తూర్పు నావికాదళ కమాండింగ్ ఆఫీసర్ ఇన్ చీఫ్ రాజేష్ పెందర్కర్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)
మారిటైం ఎక్సర్‌సైజ్ మలబార్ - 2024 18వ ఎడిషన్ సముద్ర విన్యాసాలు బుధవారం తూర్పు నావికాదళం ఆధ్వర్యాన ప్రారంభమయ్యాయి. తూర్పు నావికాదళంలోని విశాఖపట్నం వేదికగా ఈ నెల 18వ తేదీ వరకూ కొనసాగుతన్నాయి. మనదేశంతో పాటు ఆస్ట్రేలియా, జపాన్ అమెరికా నావికా దళాలు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా ఐఎన్ఎస్ సత్పురలో నిర్వహించిన మీడియా సమావేశంలో తూర్పు నావికాదళ కమాండింగ్ ఆఫీసర్ ఇన్ చీఫ్ రాజేష్ పెందర్కర్ మాట్లాడుతూ మలబార్ విన్యాసం అనేది ఒక చతుర్భుజ ఆకృతిలో జరిగే నావికా విన్యాసమని, ఇందులో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, జపాన్, ఆస్ట్రేలియా భారతదేశం శాశ్వత భాగస్వాములుగా ఉన్నాయని తెలిపారు. యుఎస్ పసిఫిక్ ఫ్లీట్ కమాండర్ అడ్మిరల్ స్టీఫెన్ కోహ్లర్ మాట్లాడుతూ ఇలాంటి విన్యాసాలు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపరచడానికి, ఉగ్రవాదం లేకుండా ప్రపంచశాంతికి దోహదపడతాయని తెలిపారు. చీఫ్ ఆఫ్ స్టాఫ్, జాయింట్ స్టాఫ్, జపాన్ జనరల్ యోషిహిడే యోషిడా మాట్లాడుతూ ఈ విన్యాసం ద్వారా తమ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సముద్రభాగం ఇండో పసిఫిక్ సముద్రమని, ఈ ప్రాంతంలో సముద్ర సంపదను కాపాడుకునేందుకు ఈ విన్యాసాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆస్ట్రేలియన్ ఫ్లీట్ కమాండర్ స్మిత్ క్రిస్ మాట్లాడుతూ సాంకేతిక రక్షణకు కావలసిన అన్ని చర్యలు ఈ విన్యాసాల ద్వారా తీసుకుంటున్నట్లు తెలిపారు. గతేడాది ఈ వేడుకలకు ఆస్ట్రేలియా ఆతిథ్యమిచ్చిందని తెలిపారు.

ఈ విన్యాసాల్లో భారత నావికా దళం గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, మల్టీ పర్పస్ ఫ్రిగేట్లు, జలాంతర్గాములు, ఫిక్స్ వింగ్ ఎంఆర్, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, ఆస్ట్రేలియా నావికాదళం ఎంహెచ్ - 60ఆర్ హెలికాప్టర్, పి 8 మారిటైమ్ పెట్రోలింగ్ ఎయిర్ క్రాఫ్ట్, అన్జాక్ క్లాస్ ఫ్రిగేట్ అయిన హెచ్ఎంఎఎస్ స్టువర్ట్‌లతో పాల్గొంటాయి. యునైటెడ్ స్టేట్స్ నేవీ తన సమగ్ర హెలికాప్టర్లు, పి 8 మారిటైమ్ పెట్రోలింగ్ ఎయిర్ క్రాఫ్ట్, ఆర్లీ బర్క్ క్లాస్ డిస్ట్రాయర్ యుఎస్ఎస్ డ్యూయ్‌తో పాల్గొంటుంది. జపాన్ నేవీ మురాసామే క్లాస్ డిస్ట్రాయర్ జెఎస్ అరియాకేతో కలిసి ఈ విన్యాసాల్లో పాల్గొంటుంది.

పరిహారం కోసం చెట్టెక్కిన కౌలురైతు

చింతచెట్టుపై ఎక్కి నిరసన తెలుపుతున్న కౌలు రైతు సూరిబాబు

- న్యాయం చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - పిఠాపురం(కాకినాడ జిల్లా)
ఏలేరు వరద ముంపు కారణంగా పంట నష్టపోయినా పరిహారం అందించలేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ చేస్తూ చింత చెట్టెక్కి కౌలు రైతు నిరసన తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలో బుధవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గోకివాడకు చెందిన ఎన్.సూరిబాబు ఈ ఏడాది తొమ్మిది ఎకరాల భూమి కౌలుకు తీసుకుని వివిధ పంటలు సాగు చేశారు. ఎకరాకు రూ.30 వేల చొప్పున రూ.2.70 లక్షల వరకూ పెట్టుబడి పెట్టారు. మరో రూ.1.80 లక్షలు కౌలు చెల్లించారు. గత నెలలో ఏలేరు వరద నీటితో పంట మొత్తం ముంపునకు గురైంది. పరిహారం అందకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన కౌలురైతు ఏలేరు కాలువ గట్టు పైనున్న చింత చెట్టు ఎక్కి నిరసన తెలిపారు. ఎఒ అచ్యుతరావు, విఆర్ఒ నరసింహమూర్తి హామీతో కౌలు రైతును పోలీసులు కిందకి దించారు.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
రికవరీ శాఖ
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004,
ఫోన్: 040-23322861, 23315574, ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in

SARFAESI యాక్ట్, 2002 మరియు అందులో పొందుపరచిన నియమముల క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సవరణ
రుణగ్రహీతలైన శ్రీ ఆర్తి శివ నాగరాజు (మరణించినారు) యొక్క చట్టబద్ధవారసులు: శ్రీమతి ముత్తినేని కవిత, శ్రీ ఆర్తి అంతయ్య, శ్రీమతి ఆర్తి వెంకటరావమ్మల పేరున తేది: 10.10.2024న ప్రజాశక్తి (తెలుగు దినపత్రిక) ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రచురించడమైనది. పైన తెలిపిన ఇ-వేలం నోటీసుకు సంబంధించి, మా మునుపటి నోటీసులో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులు క్ర.సం. 1, 2 & 3లు దృష్టి లోపం ద్వారా తప్పుగా ప్రచురించడమైనది. ముందుగా ప్రచురించిన ఇ-వేలం నోటీసుకు బదులుగా దయచేసి క్ర.సం. 1,2 & 3 స్థానంలో క్రింద తెలిపిన నిబంధనలు మరియు షరతులను చదువుకోవలెను. ప్రజలకు జరిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.
నియమ నిబంధనలు: 1) ఆస్తి వివరముల కొరకు **https://ebkray.in**ను దర్శించండి. **2)** వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ **https://ebkray.in/eauction-psb/x-login** ద్వారా **తేది: 11.11.2024న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు** (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఇ-వేలం నిర్వహించబడును. **3)** ఆసక్తి గల బిడ్డర్లు పోర్టల్ **https://ebkray.in/eauction-psb/bidder-registration** వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి ebkray వ్యాలెట్‌కు డిపాజిట్ చేయబడును.
తేది: 09.10.2024, **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **బ్యాంక్ ఆఫ్ ఇండియా**

SBI **భారతీయ స్టేట్ బ్యాంక్**
RACPC మంగళగిరి బ్రాంచ్
1వ అంతస్తు, సి.ఎ-5, సి.ఎఫ్.సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన
ఇఎమ్‌డి (ధరావత్తు) & ఆన్‌లైన్ డాక్యుమెంట్, దస్తావేజులు సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 24-10-2024, సాయంత్రం గం.04-00 వరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54/2002) బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం ఈ-వేలం అమ్మకము ప్రకటన
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **భారతీయ స్టేట్ బ్యాంక్** వారిచే **లాంఛనాత్మకంగా స్వాధీనత** చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి **"ఎక్కడ ఉన్నది అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా విక్రయించబడతాయి.
ఆసక్తిగల కొనుగోలుదారు ఏదైనా బ్యాంకు పనిదినములో సంబంధిత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్థిని తనిఖీ చేసుకొనవచ్చును.

ఋణగ్రహీత పేరు: శ్రీమతి కాటమరెడ్డి వెంకట లక్ష్మి, కేరాఫ్ బలిజి శ్రీనివాసరావు, డి.నెం. 92-26-2222, 4వ లైన్, మబూ నగర్, ఎ.టి.అగ్రహారం, గణేష్ బేకరీ ప్రక్కన, గుంటూరు జిల్లా-522004 & సమీప డి.నెం. 25-27-37, ఫ్లాట్ నెం.502, 4వ అంతస్తు, గరుడాద్రి మైఫేయిర్ అపార్ట్‌మెంట్, లాలుపురం రోడ్డు, గుంటూరు జిల్లా-522003 & డి.నెం.29-73, 2/19 లైన్, బ్రాడీపేట, కెకె టవర్స్ దగ్గర, గుంటూరు జిల్లా-522002
బకాయి మొత్తం: (1) HTLకు తేది.03.05.2024 నాటికి రూ.30,15,220/- (అక్షరాల ముప్పై లక్షల పదిహేను వేల రెండు వందల ఇరవై రూపాయలు మాత్రమే) (2) Top Upకు రూ.2,26,845/- (అక్షరాల రెండు లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) మీరు అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి.

స్థిరాస్తి వివరములు :
షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, నల్లపాడు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధి, లాలుపురం రోడ్డు, కృష్ణబాబు కాలనీ దగ్గర, అంకిరెడ్డిపాలెం, అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం.388/బి వద్ద మొత్తం ఎ.5-15 సెంట్లులో ఎ.0.82 ¼ అమ్మకపు దస్తావేజు సేల్ డీడ్ ప్రకారం మొత్తం 891 చ॥గ॥లలో మొదటి పార్టీ 40 చదరపు చ॥గ॥లు రోడ్ విస్తరణ కోసం వదిలివేయబడగా మిగిలిన 851 చ॥గ॥లు నందు **"గరుడాద్రి మైఫేయిర్"** అపార్ట్‌మెంట్ ఆస్తి డాక్యుమెంట్ నెం.2963/2020, తేది.05.08.2020 (సమీప డోర్ నెం.25-27-37) ప్రకారం **శ్రీమతి కాటమరెడ్డి వెంకట లక్ష్మి, భర్త: బలిజి శ్రీనివాసరావు** గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** ముయాల సాంబ శివ రావు మరియు ఇతరులు 113'-6", **దక్షిణం:** 30 అ॥ల వెడల్పు గల రోడ్ 72'-0", **పడమర:** శ్రీ పొలపాల కన్‌స్ట్రక్షన్స్ కి చెందిన ఆస్తి 113'-3", **ఉత్తరం:** శ్రీ పొలపాల కన్‌స్ట్రక్షన్స్ కి చెందిన ఆస్తి 163'-6".
పై హద్దుల మధ్య విస్తీర్ణం 851 చ॥గ॥లు లేదా 711.53 చ॥మీ॥లు స్థలం ఉన్నది.
షెడ్యూలు-బి: పైన పేర్కొన్న 'ఎ' షెడ్యూలు స్థలం నందు **"గరుడాద్రి మైఫేయిర్"** అపార్ట్‌మెంట్ నిర్మాణం నందు 42 చ॥గ॥లు లేదా 35.11 చ॥మీ॥లు స్థలం అనిభాజ్యమైన మరియు అనిర్దేశ్యపు వాటా కలిగి, మొత్తం విస్తీర్ణం పైన పేర్కొన్న 'ఎ' షెడ్యూలు స్థలం నందు ప్లింత్ ఏరియా 1060 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో కలిపి) ఉన్న అపార్ట్‌మెంట్, 4వ అంతస్తు, ఒక ఫుల్-ఫినిష్డ్ ఫ్లాట్ నెం 502 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
ఈ హద్దుల మధ్య చెప్పబడిన **"గరుడాద్రి మైఫేయిర్"** అపార్ట్‌మెంట్, 4వ అంతస్తు, ఒక ఫుల్-ఫినిష్డ్ ఫ్లాట్ నెం 502 అనగా స్టిల్ట్, మొదటి, రెండవ, మూడవ అంతస్తు నందు అన్ని సౌకర్యాలు మరియు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులు, అనుభవించు హక్కులు, ఈజుమెంటరీ హక్కులు మొ॥నవి వాటితో కలిపి మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ ఏరియాతో కలిపి ఉన్నది.

రిజర్వు ధర : రూ.19,17,000/- **ధరావత్తు : రూ.1,91,700/-**
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇ-వేలం తేది సమయం: 25-10-2024 మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

ఇ.ఎం.డి (ధరావత్తు) సొమ్మును నెఫ్ట్ / ఆర్‌టిజియస్ ద్వారా ఇఎమ్‌డి అకౌంట్ ఈ-ఆక్షన్ అకౌంట్ **పేరున, ఖాతా నెం.37608345284, ఐఎఫ్‌యస్‌సి కోడ్ SBIN0004793 నకు** జమచేయవలెను.
అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com** మరియు **శ్రీ ధరణికృష్ణ, ఫోన్ : +91-9948182222, హెల్ప్ లైన్ నెం. + 91-120-4888888, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : support@bankeauctions.com** మరియు ఇ-వేలము నియమ, నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది.
ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాలకు **చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC మంగళగిరి బ్రాంచ్, గుంటూరు జిల్లా. మొబైల్ : 89217 68455, ఇ-మెయిల్ ఐడి: sbi.04793@sbi.co.in** (లేదా) శ్రీ విజయ మార్కెటింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, **ఫోన్ నెం.96030 61724, 63030 31167.** ఇ-మెయిల్ ఐడి : **srikanthdharmaraju@gmail.com** వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.
ప్రదేశం : మంగళగిరి **సం/-అధీకృత అధికారి**
తేది : **09.10.2024** **భారతీయ స్టేట్ బ్యాంక్**

ANDHRAPRADESH STATE GOVERNMENT EMPLOYEES MUTUALLY AIDED COOPERATIVE HOUSE BUILDING SOCIETY LTD, (Regd. No. AMC/KNA/DCO/2016/122), VIJAYAWADA
D.No.54-16-3/3, Plot No.48, Road No.3, Loyola Gardens, Vijayawada - 500 008

Election Notice
Ref.1: Proceeding No. ELECTIONS/3/2024, Dated: 01.10.2024 of the Society
Ref.2: Proceeding No. ELECTIONS/2/2024, Dated: 01.10.2024 of the Society
Ref.3: Proceeding No. ELECTIONS/1/2024, Dated: 01.10.2024of the Society
***
It is to inform to all members of the said Society, that the Election notification, schedule and date, time & place of elections to five (5) Director posts of the said Society has been issued vide reference 1,2 & 3rd cited by the under signed, duly following the Section 21 & 23 of MACS Act 1995 and read with the bye-law No. 14 & 21 of the society. Sri. M.Nagendra Sagar Babu, B.A, LLB , Advocate, Vijayawada has been appointed as election officer.

1) Election notification issued by the Under signed (Ref.1) :

S.No	Director posts for which the election is to be conducted	No. of Director posts	Term of the office of newly elected Director shall be:
1	Regular vacancies arising due to completion of the term of the office on 16.11.2024 A.N.	Three (3) posts	For a period of Five (5) years from 17.11.2024 FN to 16.11.2024 AN or as per provisions of AP MACS Act 1995 & Bye-laws of the Society.
2	Casual vacancy araised due to Resignation of Smt.NSRS Lakshmi, Director	One (1) post	For a period of three(3) years from 17.11.2024 FN to 16.11.2027 AN or as per provisions of AP MACS Act 1995 & Bye-laws of the Society.
3	Casual vacancy araised due to Resignation of Sri.A.V.S.S. N.Raju, Director	One (1) post	For a period of one (1) year from 17.11.2024 FN to 16.11.2025 AN or as per provisions of AP MACS Act 1995 & Bye-laws of the Society.

2) Election schedule (Ref.3):

S.No	Description	Date
01	Date of appointment of Election Officer	01.10.2024
02	Election officer shall issue requisition for production of records & voters list	02.10.2024
03	(i) Publication of draft voters list of members after receipt communication from the election officer invite the claims or objections from the members (ii) Publication of draft voters list of members whom are eligible to contest to Director post as per Bye-law No.21 (ii)	09.10.2024
04	Publication of voter list of members and list of eligible to contest to Director post as per Bye-law No.21 (ii), after rectify the claims and objections received from the members	17.10.2024
05	Communication of voters list & list of eligible voter members to contest to Director post as per Bye-law No.21 (ii), to Election officer	17.10.2024
06	Copy of voters list & list of eligible voter members to contest to Director post as per Bye-law No.21 (ii) shall be supplied to any contesting candidate by the election officer on after date on receipt Rs.4/- per sheet of A4 size paper	17.10.2024
07	Election officer shall verify the cases and satisfy himself the list confirms to the criteria for eligibility to vote. If election officer noticed any omissions or commissions in the list shall be brought to the notice of the President for rectification.	18.10.2024
08	The president shall communicate the final list of voters and the list of eligible voters to contest as Director U/s 21(ii) of the Bye-law of the Society to Election officer and to publish on the notice boards.	19.10.2024
09	Issuing of election notice in Form-I by election officer	01.11.2024
10	Date of polling in case the list of valid nominations exceed the total number of seats for which elections are held.	10.11.2024

3) Date, time & place of Elections (Ref.2):

S.No	Description	Date, Time & place
01	The date of Polling through ballot papers shall be conducted on:	On 10.11.2024, Sunday
02	The place of polling shall be:	On 10.11.2024, At Site office of Ketanakonda layout of the Society, Ketanakonda Gram Panchayat, Ibrahimpatnam Mandal, NTR district
03	The time of Polling shall be:	On 10.11.2024, From: 10.00 AM to: 04.00 PM
04	Counting of votes:	On 10.11.2024, After completion of polling
05	Declare of Results of poll & issuing of certificate for elected Directors and taking oath by elected candidates	On 10.11.2024, Immediately after completion of counting of votes & after declaration of results

The Proceedings for (1) Election notification, (2) Schedule & (3) date, time and place of polling have been issued by the under signed separately and displayed on the notice Boards of the registered office of the Society, Branch offices & layout site offices of the Society.For further details please contact Society Registered office during office hours.
Sd/- Addala subba Raju
PRESIDENT
Date: 01.10.2024

సంపాదకీయం

మెరీనా విషాదం

చెన్నైలోని మెరీనా బీచ్‌లో భారత వైమానిక దళం నిర్వహించిన ఎయిర్‌షోలో ఐదుగురు సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. వైమానిక దళపు 92వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల ఆరవ తేదీన నిర్వహించిన కార్యక్రమంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌షోకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించడంతో లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారు. దాదాపుగా 15 లక్షల మంది ఈ కార్యక్రమానికి హాజరై ఉంటారని అంచనా! ఇంత భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చేటప్పుడు ఎన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, ఎంత అప్రమత్తంగా ఉండాలో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ తరహా చర్యలన్నీ తీసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం చెబుతోంది. అయితే, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఎక్కడో ఒక చోట, ఏదో ఒక లోపం బయటపడుతూనే ఉంటుంది! ముఖ్యంగా ప్రకృతి నుండి అనూహ్యంగా వచ్చే సవాళ్లను ఎదుర్కోవడం అంత సులభం కాదు. ఎయిర్ షో జరిగిన రోజు కూడా అటువంటి పరిస్థితే. 34 నుండి 35 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఆ రోజు వాతావరణం వేడెక్కింది. విపరీతంగా వేడి గాలులు వీచాయి. తీవ్రమైన ఎండ ధాటికి తట్టుకోలేక ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. 200 మందికి పైగా స్పృహ కోల్పోయారు. 102 మందిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తమకు తల తిరుగుతున్నట్లు ఫిర్యాదులు చేశారు. వడదెబ్బతోపాటు, డీ హైడ్రేషన్, ఊపిరాడకపోవడం వంటి సమస్యలు కూడా ఈ పరిస్థితికి కారణంగా చెబుతున్నారు.

అయితే, ఈ స్థాయి ఉష్ణతాపం గురించి ముందుగా హెచ్చరికలు లేవా అంటే ఉన్నాయి. ఇండియన్ ఎయిర్‌ఫోర్సు ఈ స్థాయి ఉష్ణోగ్రతలుంటే ఏం చర్యలు తీసుకోవాలో వివరిస్తూ కొన్ని సలహాలు, సూచనలు చేసింది. అయితే, నిర్దిష్టంగా ఎటువంటి హెచ్చరికలు లేవని అంటున్నారు. పైగా చెన్నై నగరానికి ఆ స్థాయి ఉష్ణోగ్రతలు కొత్త కూడా కాదు. దీంతో తాగునీరు ఏర్పాటు వంటి చర్యలను తీసుకున్నారు. అయితే, ఎయిర్ షో సజావుగా సాగిన తరువాత కార్యక్రమం ముగింపు సమయంలో ఒక్కసారిగా ఈ విపత్తు ముంచుకొచ్చింది. అందరూ ఒక్కసారిగా తిరిగి వెళ్లడానికి ప్రయత్నించడంతో ఏర్పడిన తీవ్రమైన ఉక్కపోత పరిస్థితులకు తోడు అధిక ఉష్ణోగ్రత ప్రజానీకంపై ప్రభావం చూపింది. మెరీనా బీచ్ లోపలికి వెళ్లడానికి అనుమతించిన గేట్లను మూసివేశారు. వెళ్లడానికి ఉద్దేశించిన గేట్ల నుండే బయటకు పంపడానికి చాలాసేపు ప్రయత్నించినట్లు చెబుతున్నారు. పరిస్థితి చేయి దాటిన తరువాత ఆ గేట్లను కూడా తెరిచినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీనికి తోడు మెట్రో, మాస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ వంటి రవాణా వ్యవస్థలు విఫలమైనాయి. రోడ్లు కిక్కిరిసి పోవడంతో బాధితులను ఆస్పత్రులకు తరలించడమే కష్టంగా మారింది. మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల పరిహారాన్ని ప్రకటించిన తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ వివిధ శాఖలు సమన్వయంతో పని చేసినా, ప్రజలు అంచనాకు మించి తరలిరావడంతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడిందని అన్నారు.

ఈ స్థాయి కార్యక్రమాలు నిర్వహించడం చెన్నైకి కొత్తేమీ కాదు. 2003 సెప్టెంబర్ ఆరున నిర్వహించిన భారత వైమానిక దళ ప్రదర్శనను వీక్షించడానికి 13 లక్షల మంది తరలివచ్చినట్లు అధికారిక సమాచారం. దానితో పోల్చుకుంటే ఈ ఏడాది అదనంగా వచ్చింది రెండు లక్షల మంది మాత్రమే! అప్పట్లో పిల్లలు తప్పిపోవడం వంటి సంఘటనలు మినహా ఈ తరహా మరణాలు లేవు. అప్పట్లో కూడా ట్రాఫిక్ రద్దీ కారణంగా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు కూడా అటువంటి పరిస్థితే ఏర్పడటంతో ఆ కార్యక్రమం నుండి నేర్చుకున్న పాఠాలు ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. సాంకేతికంగా మౌలిక వసతులు, రవాణా వంటివి ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వ పరిధే అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ బాధ్యతనూ విస్మరించలేం. మెట్రోతో పాటు ఇతర రైళ్లను అందుబాటులో ఉంచడంలో రైల్వే శాఖ విఫలమైంది. వాతావరణ శాఖ వేడిగాలులు గురించి స్పష్టమైన హెచ్చరికలు చేయలేదు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కోరిన అన్ని సౌకర్యాలు కల్పించామని తమిళనాడు ప్రభుత్వం చెబుతోంది. దీన్నిబట్టి ఎయిర్‌ఫోర్సే మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోంది.

మంచి మాట

పెట్టుబడిదారీ ఉత్పత్తికి నిజమైన అడ్డంకి పెట్టుబడే. ఉత్పత్తి చేయాలన్న సంకల్పానికి, ఉత్పత్తి ప్రయోజనానికీ... రెండిటికీ ఆరంభం, అంతం కూడా పెట్టుబడీ, దాని స్వీయ విస్తరణ ప్రయోజనం మాత్రమే. ఇక్కడ ఉత్పత్తి అనేది పెట్టుబడి కోసమే కాని ఉత్పత్తి కోసం పెట్టుబడి కానే కాదు.

- డియోన్నె బ్రాండ్,
కెనడా కవి, నవలా రచయిత.

'మేక్ ఇన్ ఇండియా' ఏమైంది?

విశ్లేషణ

వి. రాంభూపాల్

గత పది సంవత్సరాల క్రితం దేశమంతా హోరెత్తిన 'మేక్ ఇన్ ఇండియా' (భారత్‌లో తయారీ) మూగబోయింది. మేక్ ఇన్ ఇండియా గుర్తు అయిన ముందుకు అడుగు వేసే సింహం కదలకపోగా వెనకడుగు వేస్తున్నట్లు వుంది. 2014 సెప్టెంబర్ 25న ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు 2024 నాటికి మూడు లక్ష్యాలను సాధించాలని నిర్ణయించుకున్నారు. అవి ఒకటి, తయారీ రంగం వృద్ధి రేటును సంవత్సరానికి 12 నుండి 14 శాతానికి పెంచడం. రెండు, 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో పది కోట్ల మందికి అదనపు ఉద్యోగాలు ఇవ్వడం. మూడు, దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఉత్పాదక రంగం వాటాను 25 శాతానికి పెంచడం. 'అనుకున్నదొక్కటి అయ్యిందొక్కటి' లాగా ఈ పథకం అమలు తీరు వుంది. అందుకే పది సంవత్సరాలు పూర్తయినా 'మేక్ ఇన్ ఇండియా' సాధించింది ఏమిటో కేంద్ర ప్రభుత్వం, దాని అధినాయకులు చెప్పడంలేదు.

భారత దేశాన్ని ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాల సరసన కూర్చోబెట్టాలంటే దేశీయ తయారీ రంగం అభివృద్ధి కావాలని అందుకు దేశంలోనే ఉత్పత్తి చేయడంపై దృష్టి పెట్టి, దిగుమతులను తగ్గించాలని పది సంవత్సరాల క్రితం కొత్తగా అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రకటించింది. దానికి 'మేక్ ఇన్ ఇండియా' అని పేరు పెట్టి 15 తయారీ రంగాలు, 12 సేవారంగాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. అందులో ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, పునరుత్పాదక ఇంధన రంగాలపై ప్రత్యేక కేంద్రీకరణ చేయనున్నట్లు చెప్పారు. ఈ రంగాల్లో సాధించే పురోభివృద్ధి వల్ల పై మూడు లక్ష్యాలను సాధించి ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని నిలిపి 'విశ్వగురువు'గా అవతరిస్తామని చెప్పారు. వాస్తవానికి ఈ ఆలోచన మోడీ లేదా ఆయన ప్రభుత్వానిది కాదు, ప్రపంచ బ్యాంకుది. ప్రపంచమంతటా ఒకే తరహా ప్రైవేటీకరణ విధానాన్ని అమలు చేయడానికి ప్రపంచబ్యాంకు రూపొందించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే దానికే 'మేక్ ఇన్ ఇండియా' అని ముద్దు పేరు పెట్టారు. ఈ పథకం దేశ స్వావలంబన విధానానికి పూర్తి భిన్నమైంది. జాతీయోద్యమ స్ఫూర్తికి విరుద్ధమైంది. బ్రిటిష్ వలస పాలన కాలంలో దేశంలోని సహజ వనరులను, శ్రామికుల శ్రమను లూటీ చేసి, దేశీయ పరిశ్రమలను ఏ రకంగా సర్వనాశనం చేశారో ఆలాగే మరోసారి కొల్లగొట్టడానికి సామ్రాజ్యవాద దేశాలు రూపొందించిన ముసుగు ఇది. నకిలీ జాతీయ వాదులు ఎత్తుకున్న మరో మోసపూరిత విధానం, నినాదం 'మేక్ ఇన్ ఇండియా'.



దేశంలో 1991 తర్వాత అనుసరించిన ప్రపంచీకరణ విధానాల వల్ల కొన్ని రంగాల్లో సాధించిన అభివృద్ధి తీవ్రమైన అసమానతలతో కూడుకున్నది. ఒకవైపు దేశ సంపద పెరుగుతున్నట్లు లెక్కలు చెబుతుంటే మరోవైపు నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు తీవ్రమయ్యాయి. సంపద కొద్దిమంది దగ్గరే పోగైంది. ప్రఖ్యాత ప్రపంచ ఆర్థికవేత్త ప్రొఫెసర్ పికెటి బృందం చెప్పిన ప్రకారం 1924 నాటి కంటే 2024 నాటికి దేశంలో ఆర్థిక అసమానతలు ఎక్కువగా పెరిగాయి. ఐ.టి రంగంలో గత రెండు దశాబ్దాల్లో సాధించిన వృద్ధి వల్ల 2013 నాటికి భారత ఆర్థిక వ్యవస్థలో సేవల రంగం వాటా 57 శాతానికి పెరిగినప్పటికీ, ఆ రంగం అతి తక్కువ మందికి మాత్రమే ఉద్యోగాలను కల్పించింది. ప్రస్తుతం ఆ రంగంలో ఉపాధి అవకాశాలు మరింతగా తగ్గిపోతున్నాయి. అలాగే దేశ ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉంది. దేశ జనాభాలో సగం మందికి పైగా వ్యవసాయ రంగంపై ఆధారపడి వున్నారు. అయితే ఆ రంగం గత కొన్ని దశాబ్దాలుగా తీవ్ర సంక్షోభంలో వుంది. నిరుద్యోగం, వలసలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయి. ఈ పరిస్థితులకు కారణమైన ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలను సమీక్షించకుండా ఆ బ్యాంకు చెప్పిన 'మేక్ ఇన్ ఇండియా' ఎలా పరిష్కారం అవుతుంది? దేశంలో తయారీ (ఉత్పత్తి) పరిశ్రమలను పెంచడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా, వేగంగా అభివృద్ధి సాధిస్తుందని బిజెపి నాయకులు చెప్పారు. రోగం ఒకటైతే మందు మరొకటి వేశారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా తయారీ రంగాన్నీ అభివృద్ధి చేస్తామని చెప్పి రైల్వే, బీమా, రక్షణ, వైద్య పరికరాల తయారీలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు భారీగా అనుమతించారు. కీలకమైన రక్షణ రంగంలో అప్పటి వరకు 49 శాతంగా ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74 శాతానికి పెంచి తమ నిజమైన 'దేశభక్తి'ని చాటుకున్నారు. నిర్మాణం, రైల్వే, ఇతర మౌలిక సదుపాయాల రంగాలలోకి నూరు శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించారు. ఈ విదేశీ పెట్టుబడికి సేవలు చేయడానికి 'ఇన్వెస్టర్ ఫెసిలిటేషన్ సెల్'ను ఏర్పాటు చేశారు. దేశంలోకి పెట్టుబడి వచ్చినప్పటి నుండి తిరిగి వెళ్లే వరకు అవసరమైన అన్నిరకాల సేవలను ఈ సెల్ చేస్తుంది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో విదేశీ పెట్టుబడులు దేశంలో వ్యాపారం చేసుకోవడానికి అవసరమైన అనుమతులు, లైసెన్స్‌లు, విద్యుత్ సదుపాయం, పన్నుల చెల్లింపులు, ఒప్పందాలకు అవసరమైన అన్ని రకాల సేవలు (ఊడిగం) చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఇందులో ఆసక్తికరమైన 'దివాలా తీయడం' సేవ కూడా వుంది. దివాలా తీయడానికి కూడా సేవలు అందించే ఏర్పాట్లు ఈ పుణ్యభూమిలో తప్ప ఎక్కడ వుండవేమో! ఈ విధానాలను మూడు 'పి' లుగా (పబ్లిక్ (ప్రభుత్వం) ప్రైవేట్ పార్టనర్‌షిప్) పిలుచుకున్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నాలుగో 'పి' కూడా చేర్చారు. 'పదకొండు ప్రభుత్వ అనుమతులను లేదా సేవలను సింగిల్-విండో ద్వారా చేసిపెడుతున్నారు.

ఇన్ని రకాల సేవలు పొందిన విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులు ఐదు పారిశ్రామిక కారిడార్ల ద్వారా పారిశ్రామిక, పట్టణీకరణ అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. ఢిల్లీ-ముంబై, అమృత్‌సర్-కోల్‌కొతా, చెన్నై-బెంగళూరు, వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్లు, బెంగళూరు-ముంబై ఆర్థిక కారిడార్లను ఏర్పాటు చేశారు. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, స్మార్ట్ సిటీలు, అమృత్ కాల్, స్వచ్ఛ భారత్ అభియాన్, సాగరమాల ఇలా ఒకటేమిటి అనేక పేర్లు పెట్టి దేశాన్ని ఊదరగొట్టారు. ఇంత చేసి సాధించింది ఏమిటంటే తిరోగమనం. నేషనల్ అకౌంట్స్ స్టాటిస్టిక్స్ (ఎన్.ఎ.ఎస్) ప్రకారం తయారీ రంగం వాస్తవ అభివృద్ధి రేటు 2001-12లో 9.1 శాతం వుండగా, మేక్ ఇన్ ఇండియా అమలులోకి వచ్చిన 2012-23లో 5.5 శాతానికి పడిపోయింది. జిడిపిలో తయారీ వాటా 25 శాతానికి పెంచాలనే ఈ పథకం లక్ష్యం ఇప్పటికీ 17-18 శాతానికి దాటలేదు. తయారీ రంగంలో ఉద్యోగ అవకాశాలను పెంచడం ద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తయారీ రంగంలో 2011-12లో ఉద్యోగ అవకాశాలు 12.6 శాతం వుండగా 2022-23 నాటికి 11.4 శాతానికి పడిపోయింది. మన రాష్ట్రంలో 2018-19లో 10.6 శాతంగా వున్న ఉపాధి అవకాశాలు 2023-24 నాటికి 9.6 శాతానికి పడిపోయాయి. అలాగే కర్ణాటకలో 11.7 నుండి 10.9 శాతానికి, తమిళనాడులో 18.7 నుండి 15.9 శాతానికి, పశ్చిమ బెంగాల్‌లో 18.7 నుండి 16.7 శాతానికి ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధికమంది ఉపాధి పొందుతున్నది అసంఘటిత రంగంలో. ఈ రంగంలో 2015-16లో 38.8 మిలియన్ల మంది ఉపాధి పొందుతుంటే 2022-23 నాటికి 30.6 మిలియన్లకు అంటే సుమారు ఎనిమది లక్షల మంది ఉపాధి కోల్పోయారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో భారతదేశ ఎగుమతులు 2013-14లో 25.2 శాతం వుండగా, 2013-24లో 22.7 శాతానికి పడిపోయాయి. దిగుమతులు మాత్రం 602.98 మిలియన్ డాలర్ల నుండి 2022 నాటికి 756.68 మిలియన్ డాలర్లకు పెరిగాయి. పట్టణాల్లో ఉపాధి తగ్గిపోవడంతో వ్యవసాయంపై ఆధారపడే వారి సంఖ్య పెరిగింది. 2018-19లో 42.5 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడితే 2022-23లో 45.8 శాతానికి పెరిగింది.

ఈ పది సంవత్సరాల్లో అభివృద్ధి సాధించకపోగా దేశ సహజ వనరులు పెద్ద ఎత్తున లూటీ అయ్యాయి. వ్యవసాయ యోగ్యమైన భూమిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం పెరిగింది. ఒక్కో కార్పొరేట్ కంపెనీకి వేల ఎకరాల భూమిని ఇచ్చేస్తున్నారు. పారిశ్రామిక కారిడార్ల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూ బ్యాంక్ విధానం పేరుతో చిన్న, సన్నకారు రైతుల భూములను అతి చౌకగా కాజేశారు. దీనివల్ల ఇప్పటికే ఆహారధాన్యాల కొరత ఏర్పడింది. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశం ఉంది. గతంలో అమెరికా నుండి పి.ఎల్-480 గోధుమలను దిగుమతి చేసుకున్న స్థితికి దేశం దిగజారుతుంది. గాలి, సూర్యరశ్మి ద్వారా విద్యుత్ ఉత్పత్తి పేరుతో గ్రామీణ ప్రాంతాలపై పడుతున్న విభిన్న ప్రతికూలతల గురించి ఎలాంటి అధ్యయనంకానీ, జాగ్రత్తలుకానీ తీసుకోవడంలేదు. పారిశ్రామికీకరణ పేరుతో పెద్ద ఎత్తున కొండలు, గుట్టలు చదును చేయడంతో పాటు సహజ వనరులను కొల్లగొడుతున్నారు. దీనివల్ల కాలుష్యం, పర్యావరణం దెబ్బ తిని ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయి. సకాలంలో వర్షాలు రాకపోవడంతో పాటు, వాతవారణంలో తీవ్రమైన మార్పులు వచ్చాయి.

> జాతీయోద్యమ లక్ష్యాలకు భిన్నమైన ఈ 'మేక్ ఇన్ ఇండియా' దేశాన్ని విదేశీ, స్వదేశీ కంపెనీలకు దోచిపెట్టడానికి తోడ్పడింది. దేశం నిజంగా అభివృద్ధి కావాలంటే ఇప్పటికీ అత్యధిక మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలి. భూ పంపిణీ చేపట్టి గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచాలి. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రభుత్వ రుణ సదుపాయం, గిట్టుబాటు ధరలు కల్పించాలి. కుల, లింగ వివక్షలను రూపుమాపే శాస్త్రీయ విద్య, సామాజిక వ్యవస్థను అభివృద్ధి చేయాలి. పట్టణాల విస్తరణకు అవసరమైన చిన్న, మధ్యతరహా పరిశ్రమలను పెద్ద ఎత్తున స్థాపించడానికి అవసరమైన తోడ్పాటును ఇచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచాలి. పరిశోధనల అభివృద్ధికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించాలి.

జాతీయోద్యమ లక్ష్యాలకు భిన్నమైన ఈ 'మేక్ ఇన్ ఇండియా' దేశాన్ని విదేశీ, స్వదేశీ కంపెనీలకు దోచిపెట్టడానికి తోడ్పడింది. మన దేశాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలనే నాటి స్ఫూర్తికి భిన్నంగా రక్షణ రంగంతో సహా అన్ని రంగాల్లోకి విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరచింది. బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించివేసి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చడానికి, వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం సేవలు చేస్తున్నది. దేశం నిజంగా అభివృద్ధి కావాలంటే ఇప్పటికీ అత్యధిక మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలి. భూ పంపిణీ చేపట్టి గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచాలి. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రభుత్వ రుణ సదుపాయం, గిట్టుబాటు ధరలు కల్పించాలి. కుల, లింగ వివక్షలను రూపుమాపే శాస్త్రీయ విద్య, సామాజిక వ్యవస్థను అభివృద్ధి చేయాలి. పట్టణాల విస్తరణకు అవసరమైన చిన్న, మధ్యతరహా పరిశ్రమలను పెద్ద ఎత్తున స్థాపించడానికి అవసరమైన తోడ్పాటును ఇచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచాలి. పరిశోధనల అభివృద్ధికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించాలి.

(వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

కవిత

మేమే బాధితులం

ఏ కాలం తిరగబడిన
ఆర్థిక వ్యవస్థ
అతలాకుతలమైన
భారం బడుగుల పరం
వ్యయ ప్రయాసలన్నీ
సగటు మనిషి మయం.

ఆర్థిక సునామి సగ్రున లేచిన
ఏలిక గ్రహాలు వక్రీకరించిన
దినసరి గండాలన్నీ
కూలీల కొట్టాల వైపే
అన్నింటికీ
మేమే బలి పశువులం.

సమాజం మూతపడినా
వాణిజ్యం చతికిలపడినా
పాలన కుంటుపడినా
ధరాఘాతానికి బలై
దిగాలు పడిన ముఖాలతో
భగభగా మండేది మేమే.

వృద్ధి రేటు ఓడినా
సంపద సమసిపోయినా
లాభాలు గాడి తప్పినా
తులాభార లెక్కల భారం
బడుగు నెత్తిన పిడుగైతే
చీలేది పేద బతుకులే.

ఉప్పు పప్పు పెరిగినాక
అప్పుల ఊబిలో కూరుకుని
ముప్పును ముద్దాడేది మేమే
బాధితులం మేమే
బాధల బందీలం మేమే.

- నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

సందర్భం

నిరాశ్రయులను ఆదుకోరే !

2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో 17.70 లక్షల మంది నిరాశ్రయులున్నారని గణాంకాలు చెప్తున్నాయి. కానీ కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో వివిధ కారణాల వల్ల కోట్లలోనే నిరాశ్రయులు ఉన్నట్టు అనధికార అంచనా. సరైన నివాస సౌకర్యం లేని వారు 5 కోట్ల మంది ఉండగా మిగిలిన వారు బతుకుతెరువు కోసం నిరాశ్రయులుగా ఏదో పంచన ఉంటున్నారు. మూడు కోట్ల మంది నిరాశ్రయులు వివిధ సమస్యలను ఎదుర్కొంటూ జీవిస్తున్నారు. వీరిలో ఒంటరి జీవులు, వలస కూలీలు, మానసిక వైకల్యం కలవారు, వికలాంగులు, వయోవృద్ధులు, అలాగే కుటుంబ సభ్యుల నిర్లక్ష్యానికి గురైన వారు ఉన్నారు. వీధిబాలలు, భిక్షాటన చేసుకునేవారు, పట్టణీకరణ మోజులో గ్రామాల నుండి ఉపాధి, ఉద్యోగాల కోసం వచ్చిన వారు కూడా నిరాశ్రయులుగానే జీవిస్తున్నారు (ఇతర దేశాల్లో యుద్ధాలు, సైనిక దాడుల వంటి వాటి వల్ల కూడా నిరాశ్రయులై నగరాలకు చేరే వారు కూడా తక్కువేమీ కాదు).

వీరు సరైన ఉపాధి, వసతి దొరకక నగరాలలో ప్లాట్‌ఫారమ్‌ల మీద, మూసివేసిన షాపులు ముందు, ఫ్లై ఓవర్ల కింద, బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంగణాలలోనూ నివసిస్తూ భయంగా, భారంగా కాలం వెళ్లదీస్తున్నారు. నిరాశ్రయుల కోసం వసతి గృహాలు నిర్మించాలని మన సర్వోన్నత న్యాయస్థానం 2013లో ఆదేశాలు జారీ చేసింది. పట్టణ నిరాశ్రయుల కేంద్రాన్ని జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ కింద నిర్వహించాలని సూచించింది. నిరాశ్రయుల ప్రస్తుత పరిస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేసింది. అదే సంవత్సరం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి కైలాస్ గంభీర్ కమిటీ పలు రాష్ట్రాలలో పర్యటించి నిరాశ్రయుల స్థితిగతులపై సుప్రీంకోర్టుకు ఒక నివేదికను సమర్పించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని అన్ని ప్రధాన నగరాలలోనూ నిరాశ్రయుల కోసం వసతి కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి వసతి, భోజనం, సంరక్షణ బాధ్యతలు చూడాలని చెప్పింది. ఈ మేరకు మన రాష్ట్రంలో 42 మున్సిపాలిటీల పరిధిలో 89 నిరాశ్రయ కేంద్రాలు చాలీచాలని వసతులతో నడుస్తున్నాయి. మిగిలిన మున్సిపాలిటీలలో కూడా నిరాశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

(అక్టోబరు 10 అంతర్జాతీయ నిరాశ్రయుల రోజు)

- డా॥ గుబ్బల రాంబాబు, సెల్ : 9849847489

వ్యాఖ్య

ఆసియాలో దారిద్ర్యం, అసమానతల పెరుగుదల

ప్రభుత్వాలు పటిష్టమైన సామాజిక రక్షణ పథకాలను అమలు జరపనట్లయితే వచ్చే దశాబ్ది కాలంలో ఆసియాలో 26 కోట్ల మంది దారిద్ర్యంలోకి దిగజారతారని మంగళవారం నాడు వెల్లడించిన ఐరాస నివేదిక హెచ్చరించింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో దారిద్ర్యం పెరుగుతోందని, అసమానతలు విస్తరిస్తున్నాయని కూడా ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తంగా చూసినపుడు ఈ ప్రాంతంలోని 45 శాతం జనాలకు సామాజిక భద్రతా పథకాలు అమలు కావటం లేదు. అమలు జరుగుతున్న పథకాలు కూడా ఎంత మందికి మేలు చేస్తున్నాయన్నది ప్రశ్న. ఈ నివేదిక ఆసియా గురించి చెప్పింది గనుక మనదేశం మినహాయింపు కాదు. మన కేంద్ర ప్రభుత్వం జాతీయ సామాజిక సహాయ పథకం సోషల్ ఆడిట్ 2023 నివేదికను విడుదల చేసింది. 1995 నుంచి ఈ పథకం అమలు జరుగుతోంది. దీనికి ఐదు ఉప పథకాలు ఉన్నాయి. వాటిలో ఒకటైన వృద్ధాప్య పెన్షన్ కింద అరవై సంవత్సరాలు నిండితే నెలకు రూ.200, 80 ఏళ్లు దాటితే రూ.500 ఇస్తున్నారు. ఈ మొత్తాలు ఏ మూలకు సరిపోతాయో పాలక పార్టీ పెద్దలు చెప్పాలి. ఆంధ్రప్రదేశ్‌లో నెలకు రూ. నాలుగు వేలు గరిష్టంగా ఇస్తున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో వెయ్యి రూపాయలకు మించి ఇవ్వటం లేదు. ఇది కేంద్ర ప్రభుత్వ పథకమైనా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచకుండా పాతికేళ్ల నాటి మొత్తాలే ఇస్తున్నది. అంతర్జాతీయ సంస్థల దృష్టిలో ఇదొక ఉద్ధరణ పథకం. ఒకవైపు కోట్లాది మందిని దారిద్ర్య రేఖ నుంచి ఎగువకు తెచ్చి ఉద్ధరించినట్లు మోడీ తన జబ్బలను తానే చరుచుకుంటారు. మరోవైపు సామాజిక సంక్షేమం కింద 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం, గోధుమలు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటారు. అంటే వారంతా దారిద్ర్యంలో ఉన్నట్లే కదా! ఎందుకీ వంచన?

> విషాదకరమైన అంశం ఏమిటంటే... అసలు దారిద్ర్య రేఖకు ప్రాతిపదిక ఏమిటన్న విషయం మీద ఇంతవరకు ఏకాభిప్రాయం లేదా ప్రమాణం లేదు. సాంకేతికంగా ఒక ప్రాతిపదికను గుర్తించినప్పటికీ అనేక దేశాల్లో దానికి ఎగువన వున్న అనేక కోట్ల మంది ఎప్పుడైనా దారిద్ర్యంలో తిరిగి కూరుకుపోయే వారిగా వున్నారు.

విషాదకరమైన అంశం ఏమిటంటే...అసలు దారిద్ర్య రేఖకు ప్రాతిపదిక ఏమిటన్న విషయం మీద ఇంతవరకు ఏకాభిప్రాయం లేదా ప్రమాణం లేదు. సాంకేతికంగా ఒక ప్రాతిపదికను గుర్తించినప్పటికీ అనేక దేశాల్లో దానికి ఎగువన వున్న అనేక కోట్ల మంది ఎప్పుడైనా దారిద్ర్యంలో తిరిగి కూరుకుపోయే వారిగా వున్నారు. అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రపంచబ్యాంకు 2017లో దుర్భర దారిద్ర్య రేఖ ప్రమాణంగా రోజుకు పిపిపి పద్ధతిలో ప్రతి మనిషికి 1.9 డాలర్లుగా ఉన్నదాన్ని 2.15 డాలర్లకు పెంచి అంత కంటే తక్కువ ఆదాయం వచ్చేవారిని నిష్ట దరిద్రులుగా వర్గీకరించింది. మన కరెన్సీలోకి దీన్ని మార్చుకుంటే రోజుకు ప్రతి మనిషికి రూ.180 కంటే తక్కువ వచ్చే వారని అర్ధం. ఎవరికి వారు దీన్ని వర్తింప చేసుకొని తామెక్కడ ఉన్నదీ అర్ధం చేసుకోవచ్చు. భూతల స్వర్గం, ప్రపంచంలో అత్యధిక ధనవంతమైన దేశంగా పరిగణించే అమెరికాలో అంతకంటే తక్కువ రాబడి వచ్చేవారు 1.2 శాతం ఉన్నారు. ఈ కారణంగానే మన దేశంలో ఉచిత బియ్యం ఇస్తున్నట్లు అక్కడ పేదలకు ఆహార కూపన్లను ప్రభుత్వం ఇస్తున్నది. ఇళ్లు లేని వారు మన దేశంలో రోడ్ల మీద పడుకున్నట్లే అక్కడ పార్కుల్లో, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉండేవారు కూడా ఉన్నారు. మన దేశాన్ని 2047 నాటికి ఎక్కడికో తీసుకుపోతామని చెబుతున్న నరేంద్ర మోడీ, ఆయనకు భజన చేసే ముఖ్యమంత్రులు కొలువై ఉన్న మన దేశంలో నిష్ట దరిద్రులు 12.9 శాతం (2022 సంవత్సరం సమాచారం) మంది ఉన్నారు. ఇది ప్రపంచ సగటు తొమ్మిది శాతం కంటే ఎక్కువ. అదే 3.65 డాలర్లను తీసుకుంటే 44 శాతం, 6.85 డాలర్లను తీసుకుంటే 81.8 శాతం ఉన్నారు. ప్రపంచ సగటును చూస్తే ఈ తరగతికి కిందకు వచ్చే వారు 9-22.4-44.9 శాతం వంతున ఉన్నారు. చైనాలో ఈ అంకెలు వరుసగా 0-0.1-17 (2020 సంవత్సరం ప్రపంచబ్యాంకు సమాచారం) శాతం మాత్రమే.

ప్రపంచ బ్యాంకు సమాచారం ప్రకారం 2019లో 2.15 డాలర్ల కంటే తక్కువ వచ్చే వారు 64.8 కోట్ల మంది ఉన్నారు. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ చెబుతున్నదాని ప్రకారం రోజుకు 1.25 డాలర్ల కంటే తక్కువ ఆదాయం వచ్చేవారు ఆసియా- పసిఫిక్‌లో 70 కోట్ల మంది ఉన్నారు. నిజానికి ఈ 1.25 డాలర్లన్నది 1988 నుంచి 2005 వరకు 15 అతి పేద దేశాలలో ధరలు, కరెన్సీల విలువను పరిగణనలోకి తీసుకొని నిర్ణయించారు. దీనిలో అసియా నుంచి రెండు దేశాలను మాత్రమే తీసుకున్నారు. నాటికి నేటికి వచ్చిన తేడాను పరిగణనలోకి తీసుకుంటే దారిద్ర్య నిర్మూలన, దారిద్ర్యరేఖ నిర్ణయం అంతా అంకెల గారడీ తప్ప మరొకటి కాదు.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

ఇ-వేలం నోటీసు (వరద నీటితో దెబ్బతిన్న సాచెట్ ఫిల్మ్, కర్డ్ బక్కెట్స్ కర్డ్ కప్, అల్. ఫాయిల్‌లు, ప్లాస్టిక్ కర్డ్ కప్పులు మరియు గ్లాసెస్, కార్టూన్‌లు)

మెసెర్స్. ది కె.డి.ఎమ్.పి.ఎమ్.ఎ.సి.యు. లిమిటెడ్‌కు చెందిన వరద నీటితో దెబ్బతిన్న దెబ్బతిన్న సాచెట్ ఫిల్మ్, కర్డ్ బక్కెట్స్ కర్డ్ కప్, అల్. ఫాయిల్‌లు, ప్లాస్టిక్ కర్డ్ కప్పులు మరియు గ్లాసెస్, కార్టూన్‌లు 'ఎక్కడ ఉన్నవి బ్రాండ్ లేకుండా ప్రాతిపదికన' 'లంప్-సమ్ ప్రాతిపదికన' ఖచ్చితంగా పారవేయడం కొరకు ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి ఇ- వేలం ఫారమ్‌లు ఆహ్వానించడ మైనది. (ప్రొఫెషినల్ ఐఎస్ఎల్ఎ అండ్ కో ద్వారా సర్వే నిర్వహించబడుతుంది) మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్–520 009 వద్ద 10.10.2024 నుండి 19.10.2024 మధ్య శ్రీ నితిన్- 8810331841, నుండి ముందస్తు అపాయిట్‌మెంట్ తీసుకున్న తర్వాత పై పదార్థాల నివృత్తిని తనఖీ చేయవచ్చు. ఇ వేలం 21.10.2024న నిర్వహించబడును. ఇ వేలం ఫారంల కొరకు సల్వర్ సెట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వేలం నిర్వాహకులు) శ్రీ.ఖుషి, మొబైల్ – 9990857386, చిరునామా : 203, 2వ అంతస్తు, ఉషా కిరణ్ బిల్డింగ్ ఆజాద్‌పూర్ కమర్షియల్ కాంప్లెక్స్, ఢిల్లీ- 110033 వద్ద సంప్రదించగలరు లేదా వెబ్‌సైట్ : **www.salvorsettlers.com** నుండి డౌన్లోడ్ చేసుకోగరు. ఇ వేలం సమర్పణకు చివరి తేది : 21.10.2024, మ.12.30 గం. కు ముందు.

ఒక్క పూటలోనే ఆనందం ఆవిరి

● **సెన్సెక్స్ 167 పాయింట్ల పతనం**

ముంబయి : వరుస నష్టాల నుంచి ఉపశమనం లభించిందని భావించిన ఇన్వెస్టర్ల ఆనందం ఒక్క పూటలోనే ఆవిరయ్యింది. ఆరు సెషన్లలో భారీ నష్టాలను చవి చూసిన మార్కెట్లు.. మంగళవారం రాణించగా.. బుధవారం తిరిగి ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ భయాలకు తోడు ఆర్‌బిఐ కూడా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించడం ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బతీసింది. మార్కెట్లు ఉదయం లాభాల్లోనే సాగినప్పటికీ.. చివరి గంటలో అమ్మకాలు ఊపందుకున్నాయి. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 167 పాయింట్లు కోల్పోయి 81,467కు పరిమితమయ్యింది. ఇంట్రాడేలో 82,319 గరిష్టాన్ని తాకిన సూచీ.. మరో దశలో 250 పాయింట్లు పైగా నష్టపోయింది. నిఫ్టీ 31 పాయింట్ల నష్టంతో 24,981 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌-30లో ఐటిసి, నెస్లే ఇండియా, రిలయన్స్, హిందుస్తాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉండగా.. టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. రియలన్స్ ఇండస్ట్రీస్ 1.65 శాతం నష్టపోయింది. నిఫ్టీ 50లో 31 స్టాక్స్ రాణించాయి. బ్యాంకింగ్, ఎఫ్ఎంసిజి రంగాలు నష్టాలను చవి చూశాయి. రియల్టీ 2.15 శాతం, ఫార్మా 2.04 శాతం, ఆటోమొబైల్ 0.82 శాతం చొప్పున రాణించాయి.

గుండెపోటుతో అర్ధవీడు తహశీల్దార్ మృతి

ప్రజాశక్తి–అర్ధవీడు (ప్రకాశం జిల్లా)

అర్ధవీడు మండల తహశీల్దార్ కట్టమూడి దాసు (54) గుండెపోటుతో బుధవారం మరణించారు. యర్రగొండపాలెం నుంచి విధులకు వెళ్తుండగా మార్గమధ్యలో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ప్రథమ చికిత్స అనంతరం పల్నాడు జిల్లా నరసరావుపేటకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. ఆయన స్వగ్రామం పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం రచ్చమల్లపాడు గ్రామం. స్వగ్రామంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీసు : 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ చిరునామా : డో.నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, క్రిష్ణజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520 008. www.hindujahousingfinance.com

డిమాండ్ నోటీసు

మీరు దిగువ రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి మీ స్థిరాస్తు/ల తాకట్టుపెట్టుట ద్వారా ఆస్తి వసతు(ల)పై హోమ్ లోన్స్ / లోన్‌ను పొందియున్నారు. మీరు తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందినారు; మీ రుణా/లు నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. చివరిగా తెలిసిన చిరునామాలకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద డిమాండ్‌నోటీసు పంపబడినదిఅయితే అది చేరకుండానే వెనుదిరిగింది. కావున మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా మీకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవగల చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం అందులోని విషయాలను ప్రచురించబడుతున్నది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీస్, బాకీపడిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయించేసిన మొత్తం దిగువ ఇవ్వబడినది.

క్ర. సం.	రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / హామీదారు పేరు / LAN / LAN రుణ మొత్తం	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	**1) శ్రీ ఇసుకొల్లు శ్రీనివాస్ ..... రుణగ్రహీత, 2) శ్రీ వెంకటేశ్వర్లు ఇసుకొల్లు .....సహ-రుణగ్రహీత, 3) శ్రీమతి ఇసుకొల్లు ధనలక్ష్మి, నివాసం :** డోర్‌నెం.4-2ఏ, నిడమనూరు, కృష్ణ, నిడమనూరు, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్–521 104 **LAN No. : AP/VWD/BENZ/A000000011 & CO/CPC/CPOF/A000000594**	06-08-2024	26.09.2024 & 16.09.2024 నాటికి **రూ. 9,76,277/-** (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బైఆరువేల రెండువందల డెబ్బైఏడు మాత్రమే) వడ్డీతోకలిపి
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ : ఆర్.ఎస్.నెం.150/1, నిడమనూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఎస్ఆర్ఓ గుణదల, విజయవాడ, కృష్ణా జిల్లాలోని ఆస్తి మొత్తం భాగం, కృష్ణా జిల్లా ఎస్ఆర్ఓ గుణదల పరిధిలో 121.45చ.గ.లు లేదా 101.55 చ.మీ.లతో డోర్ నెం.4-2. సరిహద్దులు: తూర్పు: కోనేరు వెంకటేశ్వర రావుకు చెందిన సరిహద్దు గోడ, దక్షిణం: మొగిలిశెట్టి సుబ్బయ్య మరియు ఇతరుల ఆస్తులు, పడమర: అంకం సత్యనారాయణ మరియు ఇతరులకు చెందిన స్థలం, ఉత్తరం: రోడ్డు.		
2.	**1) శ్రీ దుర్గా శ్రీధర్ ఎడ్పుగంటి .....రుణగ్రహీత, 2) శ్రీమతి ఎడ్పుగంటి మణికుమారి .....సహ-రుణగ్రహీత. నివాసం :** డోర్ నెం:99-1-91, వల్లబనేని, జంగంగూడెం, నూజివీడు మండలం, కృష్ణ, ఆం.ప్ర–521 201. **LAN No. : AP/VWD/GDVD/A000000008**	06-08-2024	26.09.2024 & 25.09.2024 నాటికి **రూ. 6,46,923/-** (రూపాయలు ఆరులక్షల నలభైఆరువేల తొమ్మిది వందల ఇరవైమూడు మాత్రమే) వడ్డీతోకలిపి
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ : ఆర్ఎస్.నెం.141/3, జంగంగూడెం గ్రామ పంచాయతీ, జంగంగూడెం గ్రామం, నూజివీడుమండలం, ఎస్ఆర్ఓ నూజివీడు, ఎలూరు జిల్లాలోని 314 చ.గ.లు లేదా 284.6చ.మీ.ల విస్తీర్ణంలోని నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన మరియు ఆర్‌సిసి బిల్డింగ్ మరియు స్థలం మొత్తం, అన్ని ఈస్‌మెంటరీ హక్కులతో పాటు, సరిహద్దులు: సరిహద్దులుగా: తూర్పు: వల్లభనేని సాయిబాబు స్థలం 76 లింకులు, దక్షిణం: కొడాలి కనకరత్నం స్థలం 91 లింక్‌లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. రిజిష్టర్డు సెటిల్మెంట్ డీడ్ నెం.6169/2018 తేది.27.09 ఎస్ఆర్ఓ నూజివీడు.		
3	**1) శ్రీ నాగూర్ బాషా షేక్ ....రుణగ్రహీత, 2) శ్రీ అబ్దుల్ రషీద్ షేక్, 3) శ్రీ తాహిరున్ షేక్ ....సహ-రుణగ్రహీత, నివాసం :** డోర్ నెం:-4-193-29-/సి, హనుమంత రావు కాలనీ, మార్టూరు, ప్రకాశం, అర్బన్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా–523 301. **LAN No. : AP/VWD/VJDA/A000000606**	06-08-2024	19.09.2024 & 12.09.2024 నాటికి **రూ. 8,14,230/-** (రూపాయలు ఎనిమిది లక్షల పద్నాలుగువేల రెండువందల ముప్పై మాత్రమే) వడ్డీతోకలిపి
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ : డోర్ నెం.408, పాతడోర్ నెం. 4-193/32, కొత్త డోర్ నెం.4-405, అసిస్ట్ నెం.1417, మార్టూర్ గ్రామం, మార్టూరు మండలం, ఎస్ఆర్ఓ మార్టూరు, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల జిల్లాలోని 132.88 చ.గ.లు లేదా 111.10 చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న అసంపూర్తి ఆర్‌సిసి బిల్డింగ్ మరియు స్థలం మొత్తం. సరిహద్దులు: సరిహద్దులుగా: తూర్పు: బజార్–26 అ.లు, దక్షిణం: బజార్ 46 అ.లు, పడమర: షేక్ సత్తార్ ఆస్తి 26 అ.లు, ఉత్తరం: పఠాన్ గలీబా ఆస్తి–46 అ.లు. రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.28905/2022 తేది.19.11.2022 ఎస్ఆర్ఓ నరసరావుపేట.		
4	**1) శ్రీ ప్రదీప్ బొంగరాల ...రుణగ్రహీత, 2) శ్రీ సారా జయంతి కనుమూరి ....సహ-రుణగ్రహీత, నివాసం :** డోర్ నెం : 35-3-1ఏ, బొంగరాల మోజేష్ వీధి, గాంధీ బొమ్మ, గిరి పురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్–520 010. **LAN No. : AP/VWD/VJDA/A000000237 & CO/CPC/CPOF/A000001369**	06-08-2024	26.09.2024 & 16.09.2024 నాటికి **రూ. 23,38,204/-** (రూపాయలు ఇరవైమూడులక్షల ముప్పైఎనిమిదివేల రెండువందల నాలుగుమాత్రమే) వడ్డీతోకలిపి
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ : పాత మునిసిపల్ వార్డ్ నెం. 28ఏ, తదుపరి మున్సిపల్ వార్డు నెం.26ఏ, రెవెన్యూ వార్డ్ నెం.11, బ్లాక్ నెం.19, ఎన్‌టి.ఎస్ నెం.804/2, 32/ఏ, 1బి, ప్లాట్ నెం.20, పాత అసెస్‌మెంట్ నెం.26615హెచ్/ 28ఏ, కొత్త అసెస్‌మెంట్ నెం.213956 అందులోని ఆర్‌సిసి బిల్డింగ్ జి+2తో పాటుగా 44.09చ.గ.లు లేదా 36.86 చ.మీ.ల విస్తీర్ణం మొత్తం, డోర్ నెం.36-8-44/41, నెహ్రూ నగర్, చెక్కపేట, మొగల్రాజపురం, విజయవాడ నగరం, కృష్ణా జిల్లా, అన్ని సులభతర హక్కులతో పాటు, సరిహద్దులు: సరిహద్దులు:- తూర్పు: మున్సిపల్ రోడ్డు 7.7 అ.లు, దక్షిణం: గర్నేపల్లి సాంబ్రాజ్యం ఆస్తి–30.3 అ.లు, పడమర: ఎస్.ఆదినారాయణ ఆస్తి–16.3 అ.లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్–33.3 అ.లు.		
5	**1) శ్రీ ప్రకాష్ బాబు కూచిపూడి రుణగ్రహీత, 2) శ్రీమతి విజయలక్ష్మి కూచిపూడి .....సహ-రుణగ్రహీత, నివాసం :** డోర్ నెం.1-69/2, కూచిపూడి, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్–522 313. **LAN No. : AP/VWD/VJDA/A000000077**	06-08-2024	19.09.2024 & 16.09.2024 నాటికి **రూ. 8,65,485/-** (రూపాయలు ఎనిమిది లక్షల అరవైఐదువేల నాలుగువందల ఎనభై ఐదు మాత్రమే) వడ్డీతోకలిపి
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ : కూచిపూడి గ్రామం, గ్రామ పంచాయతీ, అమృతలూరు మండలం, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ తెనాలిపశ్చిమం పరిధిలోని డి.నెం.399లోని పాత డోర్ నెం.1-70 కలిగిన స్థలం యొక్క 89.27 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి బిల్డింగ్ మరియు స్థలం మొత్తం భాగం. ఈ క్రింది విధంగా సరిహద్దులుగా: సరిహద్దులు : తూర్పు: కె.రవికి చెందిన ఆస్తి, దక్షిణం : కె.దావీదు కి చెందిన స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: కె.దావీదుకు చెందిన స్థలం.		
6.	**1) శ్రీ సురేశ్‌కుమార్ యర్రమల ....రుణగ్రహీత, 2) శ్రీ సుబ్బారావు యర్రమల, 3) శ్రీమతి వెంకటేశ్వరమ్మ యర్రమల ....సహ-రుణగ్రహీత. అందరి నివాసం :** డోర్ నెం:19/16, కార్మిక నగర్, రామ రైస్ మిల్ దగ్గర, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ 521 301. **LAN No. : AP/VWD/VJDA/A000000379**	06-08-2024	26.09.2024 & 16.09.2024 నాటికి **రూ. 9,47,240/-** (రూపాయలు తొమ్మిది లక్షల నలభైఏడువేల రెండువందల నలభై మాత్రమే) వడ్డీతోకలిపి
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ : ఐటం నెం.1 (1646/1991) : కార్మికనగర్, వార్డ్‌నెం.19, గుడివాడ మునిసిపల్ ఏరియా, గుడివాడ, గుడివాడ ఉపజిల్లా, కృష్ణా జిల్లా, లోని టిఎస్ నెం.29, పెదఎరుకపాడు, ఆర్ఎస్ నెం.3/1, డోర్ నెం.19/5, 16, పాత అసెస్‌మెంట్ నెం.13511, కొత్త అసిస్ట్ నెం. 1068010122లో గుడివాడ మున్సిపాలిటీ కమీషనర్ ద్వారా జారీచేసిన ఆర్‌ఓసి నెం.382/2022/ జి3, తేది.23. 02.2022 కలిగిన ఎండోర్స్‌మెంట్ ప్రకారం ఆర్‌సిసి దాబా ఇంటితో సైటు యొక్క 200 చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణం మొత్తం, ఈస్‌మెం టరీ హక్కులతో పాటు: సరిహద్దులు: తూర్పు: యర్రమల వెంకటేశ్వరమ్మ ఆస్తి, దక్షిణం: మురుగు కాలువ (పంటకాలువ), పడమర: మద్ది కోటయ్య ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ బజార్; **ఐటం నెం.2 (1647/1991) :** కార్మిక నగర్, వార్డ్‌నెం.19, గుడివాడ మునిసిపల్ ఏరియా, గుడివాడ, గుడివాడ ఉపజిల్లా, కృష్ణా జిల్లాలోని టిఎస్ నెం.29, పెదఎరుకపాడు, ఆర్ఎస్ నెం.3/1, డోర్ నెం.19/5, 16, పాత అసెస్‌మెంట్ నెం.13511, కొత్త అసిస్ట్ నెం.1068010122లో గుడివాడ మున్సిపాలిటీ కమీషనర్ ద్వారా జారీచేసిన ఆర్‌ఓసి నెం.382/2022/ జి3, తేది.23.02.2022 కలిగిన ఎండోర్స్‌మెంట్ ప్రకారం ఆర్‌సిసి దాబా ఇంటితో సైటు యొక్క 110.0చ.గ.లు లేదా 92.02 చ.మీ.ల విస్తీర్ణం మొత్తం, ఈస్‌మెంటరీ హక్కులతో పాటు సరిహద్దులు: తూర్పు: గుమ్మడి భూషణం ఆస్తి, దక్షిణం:మురుగు కాలువ (పంటకాలువ), పడమర: యర్రమల సుబ్బారావు ఆస్తి, ఉత్తరం: మునిసిపల్ బజార్. మొత్తం ఐటంలు 1 మరియు 2 కలిపి మొత్తం విస్తీర్ణం 310.0 చ.గ.ల ఆర్‌సిసి దాబా ఇంటితో.		
7.	**1) శ్రీ శరబండి వట్లూరి ...రుణగ్రహీత, 2) శ్రీమతి శివకుమారి వట్లూరి ...సహ-రుణగ్రహీత, నివాసం :** డోర్ నెం: 5-178, ఇప్పటం రోడ్, జివిఎస్ అపార్ట్‌మెంట్లు, ఎల్‌బి నగర్, మనగలగిరి, అర్బన్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్–222 230. **LAN No. : AP/VWD/VJDA/A000000232**	06-08-2024	19.09.2024 & 16.09.2024 నాటికి **రూ. 8,08,410/-** (రూపాయలు ఎనిమిది లక్షల ఎనిమిదివేల నాలుగు వందల పది మాత్రమే) వడ్డీతోకలిపి
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ : డోర్ నెం.11-225/1, పెదవడ్లపూడి గ్రామం మరియు గ్రామపంచాయతీ, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లాలోని డెమర్కాస్ నెం.115/2ఏ, బ్లాక్ నెం.11, అసెస్‌మెంట్ నెం.2496 అందులోని ఏసిసి షీట్ షెడ్‌తోపాటుగా 60.5 చ.గ.లు లేదా 50.57 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం, అన్ని ఈస్‌మెంట్ హక్కులతో పాటు, సరిహద్దులు: తూర్పు సరిహద్దులు: కపరపు వెంకటేశ్వర్లు ఆస్తి; దక్షిణం: పంచాయితీ బజార్, పడమర: బి-షెడ్యూల్ ఆస్తి యొక్క 2వ ఐటం, ఉత్తరం: గింజుపల్లి రవి ఆస్తి.		
8.	**1) శ్రీ సతీష్ కుమార్ కసుకుర్తి, ...రుణగ్రహీత, 2) శ్రీమతి రోన్‌మేరీ గొల్లముడి. సహ-రుణగ్రహీత, నివాసం :** ఫ్లాట్ నెం.105, స్వాతి సాయి డైసీ అపార్ట్‌మెంట్స్, సీతారామ టౌన్‌షిప్, నల్లపాడు రోడ్, అంకిరెడ్డి పాలెం,నల్లపాడు, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్– 522 005. **LAN No. : AP/VWD/VJDA/A000000108**	06-08-2024	19.09.2024 & 16.09.2024 నాటికి **రూ. 34,28,362/-** (రూపాయలు ముప్పై నాలుగు లక్షల ఇరవైఎనిమిది వేల మూడువందల అరవై రెండు మాత్రమే) వడ్డీతోకలిపి
	క్రియేట్‌చేసిన ఇంట్రెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డు అసెట్ వివరణ : నల్లపాడు పంచాయతీ పరిమితులు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్లు, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ నల్లపాడు పశ్చిమ పరిధిలోని డి.నెం.404లోగల 2774.77 చ.గ.లకుగాను 46.246 చ.గ.లు లేదా 38.66చ.అ.ల విడదీయలేని & అవిభాజ్య స్థలంతోసహా "స్వాతిసాయి డైసీ"గా తెలిసిన బిల్డింగ్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని 1115చ.అ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.105 మొత్తం, మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: సైట్ సరిహద్దులు: షెడ్యూల్ -ఏ, తూర్పు: ఆల్‌ది మెన్ & వెహికల్స్ కొరకు నడవదారి, దక్షిణం: స్వాతి సాయి ఫ్యాన్సీ, పడమర: దుగ్గింపూడి రామి రెడ్డి మరియు ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం: దుగ్గింపూడి చలం రెడ్డి మరియు ఇతరులకు చెందిన భూమి.ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై.		
9	**1) శ్రీమతి రమణ నక్క ...రుణగ్రహీత, 2) శ్రీ శ్రీనివాసరావు నక్క, ...సహ-రుణగ్రహీత, నివాసం :** డోర్‌నెం: 152, మయూరి టాకీస్ రోడ్, వివేకానంద స్కూల్ దగ్గర, నందిగామ్మ, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్–521 852. **LAN No. : AP/VWD/IBPT/A000000066**	06-08-2024	26.09.2024 & 23.09.2024 నాటికి **రూ. 20,28,961/-** (రూపాయలు ఇరవైలక్షల ఇరవైఎనిమిదివేల తొమ్మిది వందల అరవైఒకటి మాత్రమే) వడ్డీతోకలిపి
3) లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను రూపొందించడం, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రాలను సమర్పించడం, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై శిక్షణ/ డెమన్‌స్ట్రేషన్ మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం.301, గుర్గామ్, హర్యానా, పిన్-122015, ఇ-మెయిల్ ఐడి:** support@bankeauctions.com, **సపోర్ట్ హెల్ప్‌లైన్ నెంబర్లు: 124-4302020/ 21/22/23, 7291981124 /1125/ 1126, సేల్స్ విచారణలు:** sales@bankeauctions.com, **7291981129.**
4) వేలంలో ఉంచబడిన బ్రాంచ్ మరియు ఆస్తులను సందర్శించాలని మరియు ఛార్జీలు, రుణభారాలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని పొందాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడతారు. కొనుగోలుదారు తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా మూడవ పక్ష ప్రయోజనాలను నిర్ధారించుకోవాలి మరియు అన్ని అంశాలలో తనను తాను/ఆమె/తనను తాను సంతృప్తి పరచుకోవాలి. ఆస్తి పన్నులు, విద్యుత్ బకాయిలు మరియు ఏదైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఆస్తికి జోడించబడి ఉంటే, వాటిని విజయవంతమైన బిడ్డర్(లు)/కాబోయే కొనుగోలుదారు(లు) నిర్ధారించి చెల్లించాలి. బిడ్డర్(లు)/కాబోయే కొనుగోలుదారు(లు) బిడ్‌లను సమర్పించే ముందు, పైన పేర్కొన్న వాటికి సంబంధించి మరియు పైన పేర్కొన్న ఆస్తి/ఆస్తిలకు సంబంధించిన ఇతర సంబంధిత వివరాలకు సంబంధించి తమ స్వంత ఆసక్తితో తనను/ఆమె/తాను సంతృప్తి చెందాలని అభ్యర్థించారు.
5) ఆసక్తిగల బిడ్డరుదారులు వేలం కోసం వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె తన కోసం/ఆమె కోసం వేలం వేస్తున్నట్లు వ్రాతపూర్వకంగా ఒక ప్రకటన ఇవ్వాలి. అధీకృత వ్యక్తికి అనుమతి లేదు.
6) ఆసక్తిగల బిడ్డరుదారులు **మేనేజర్, మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012** నుండి టెండర్ ఫారాలను పొందవచ్చు. **వేలం వేదిక: నెం.76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012.**
7) ఆసక్తిగల బిడ్డరుదారులు టెండర్ రూపంలో **అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి సూచించిన సీల్డ్ ఎన్‌వలప్‌లలో, రిజర్వ్ ధరలో 10% ధరావత్తును టెండర్-కమ్-వేలం అమ్మకం కోసం **28-10-2024 సా.6.00గం.లకు** లేదా అంతకు ముందు "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన పే ఆర్డర్ డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు తమ బిడ్లను మాత్రమే సమర్పించాలి.
8) ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాలు, కాగోరు కొనుగోలుదారు **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012. ఎండి జమలుద్దీన్ (8919595670) & రాఘవేంద్ర (9848102103) & మహ్మద్ ఖాసీం (7386748107)& చింతపల్లి సతీష్ (9000249815)** వారిని సంప్రదించండి. ఆస్తులు **"ఏది ఎక్కడ ఉన్నదో& అక్కడ అలాగే ప్రాతిపదికన"** విక్రయించబడును.
9) సీల్డ్ టెండర్లు ఉద్దేశించిన బిడ్డరుదారుల సమక్షంలో **29-10-2024న ఉ.10.30గం.లకు** తెరవబడతాయి. టెండర్-కమ్-వేలం అమ్మకం దీని ద్వారా తెలియజేయ బడుతుంది. సాధారణంగా క్లోజ్డ్ టెండర్ల ద్వారా ఇది ఉంటుంది, అయితే,అధీకృత అధికారి తనస్వంత అభీష్టానుసారం, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్ కోటా కోరుకునే ఆసక్తిగల బిడ్డరుదారులో బహిరంగ వేలం నిర్వహించవచ్చు, అటువంటి సంఘటన, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి అమ్మకం ఇవ్వబడుతుంది. అయితే, ఈ అమ్మకం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.
10) విజయవంతమైన బిడ్డర్‌దారు అమ్మకపు మొత్తంలో 25% (చెల్లించిన ధరావత్తుతో సహా) వెంటనే అదే రోజున చెల్లించాలి లేదా అమ్మకం పూర్తయిన తర్వాత వచ్చే పనిదినం తరువాత కాకుండా మరియు నిర్ధారణ తేదీ నుండి 15 రోజుల్లోపు 75% బకాయి మొత్తం చెల్లించాలి. అమ్మకం, విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. దానిని ఎట్టి పరిస్థితుల్లో తిరిగిచెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ అయితే, పైన పేర్కొన్న విధంగా మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లించడంలో విఫలమైతే, తదుపరి విజయవంతమైన బిడ్డర్ పరిగణించబడుతుంది మరియు అమ్మకాన్ని పూర్తి చేయడానికి అర్హులు.
11) అమ్మకపు ధృవీకరణ పత్రం అధీకృత అధికారి జారీ చేయబడుతుంది విజయవంతమైన కొనుగోలుదారు వారి పేరున ఇక్కడ నిర్దేశించిన సమయ పరిమితిలోపు మొత్తం విక్రయ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే.
12) విజయవంతమైన కొనుగోలుదారుడు చట్టం ప్రకారం వర్తించే విధంగా స్టాంప్, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వేయన్స్‌కు చెల్లించాల్సిన ఛార్జీలు / ఫీజులను భరించాలి.
13) విజయవంతమైన బిడ్డరుదారు ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థలు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధ ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జీఎస్టీ ఏదైనా చెల్లించాలి.
14) టెండర్ లేదా బిడ్ ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు ఏ కారణాలను తెలుపకుండానే వేలంను నిలిపివేయు/వాయిదా వేయు/ రద్దుచేయు మరియు అమ్మకపు ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు ఉంది మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకంలోని ఏదైనా నిబంధనలు మరియు షరతులు మార్చుటకు అధికారం కూడా ఉంది.

ప్రదేశం : మంగళగిరి, తేది : 09-10-2024
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (HDB FINANCIAL SERVICES)
నమోదిత కార్యాలయం : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్ - 09.
శాఖ కార్యాలయం : 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం, విజయవాడ - 520 012

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/సాధారణ ప్రజలకు) (సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

దిగువసంతకందారు అయిన **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు,** దిగువ పేర్కొన్న రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించబడుతుంది.

1) **దరఖాస్తుదారు మరియు సహ దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా : 1) శ్రీ నాగేశ్వరి గోల్డ్ వర్క్స్,** శ్రీ నాగేశ్వరి గోల్డ్ వర్క్స్, డో.నం.11-57/1-27, షాప్ నం.1 12 కొట్ల కాంప్లెక్స్, చాకలి సందు, శివాలయం వీధి, విజయవాడ-520 002, ఆంధ్రప్రదేశ్. **ఇక్కడ కూడా :** డో.నం.1-1155, డో.నం.283/ఎ1, వార్డు నం.1, మూల్యాంకనం నం.1023001504, జిటి రోడ్డు, శ్రీనివాస మహల్ రోడ్డు, మంగళగిరి, గుంటూరు-522 003. **ఇక్కడ కూడా :** నం. 1-1175, మున్సిపల్ వార్డు నం.1, మూల్యాంకనం నం.1023006775, డో.నం.2/6/బి1 బస్ స్టాండ్ వద్ద, జిటి రోడ్డు, మంగళగిరి, గుంటూరు-522 503, ఆంధ్రప్రదేశ్. **2) కంచర్ల శివ శంకర్,** డో.నం.1-1175, పార్క్ రోడ్డు, 1వ లైన్, శ్రీనివాస మహల్ వెనుకవైపు, మంగళగిరి, గుంటూరు-522 503, ఆంధ్రప్రదేశ్. **3) కంచర్ల వెంకట లక్ష్మి,** డో.నం.1-1175, పార్క్ రోడ్డు, 1వ లైన్, శ్రీనివాస మహల్ వెనుకవైపు, మంగళగిరి, గుంటూరు-522 503, ఆంధ్రప్రదేశ్. **లోన్ అకౌంట్ నం. : 6519237/ 29998559, పూర్తి బకాయి మొత్తాలు : 09-అక్టోబరు-2024 నాటికి రూ.1,10,09,076/-** (ఒక కోటీ పది లక్షల తొమ్మిది వేల డెభై ఆరు రూపాయలు మాత్రమే). **సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు : .... నిల్.**

స్థిరాస్తి వివరాలు :

అంశం నం.1 : రెసిడెన్షియల్ ఆస్తి : ఎ.పి., గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ అధికార పరిధిలోని మంగళగిరి గ్రామం వద్ద ఉన్న మున్సిపల్ వార్డు నం.1 డో.నం.276/బి1, బేరింగ్ డో.నం.1-1175, ఆర్.సి.సి. రూఫ్డ్ తో కలిగి ఉన్న గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తుతో నిర్మించబడిన 60 చ.గ.లు. లేదా 50.16 చ.మీ.లు. **హద్దులు : ఉత్తరం :** పసుపులేటి నరసింహారావు ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ బజారు, **ఉత్తరం :** పసుపులేటి నరసింహారావు ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ బజారు, **తూర్పు :** మున్సిపల్ బజారు, **పడమర :** అప్పికట్ల వెంకటేశ్వర్లు ఆస్తి.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం & తేది సమయం	ఈఎండి చివరి తేది & సమయం
Rs.28,82,304/-	Rs.2,88,230/-	Rs.1,00,000/-	29-10-2024 at 11 AM to 12 Noon	28-10-2024 up to 06:00 p.m

అంశం నం.2 : రెసిడెన్షియల్ కం కమర్షియల్ ఆస్తి : ఎ.పి., గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ అధికార పరిధిలోని మంగళగిరి గ్రామం వద్ద ఉన్న మున్సిపల్ వార్డు నం.1, డో.నం.283/ఎ1ఎ, బేరింగ్ డో.నం.1-1155, పాత ఆర్.సి.సి.రూఫ్డ్ భవనం నిర్మాణ పరిధి 105 చ.గ.లు. లేదా 87.87 చ.మీ.లు. **హద్దులు : ఉత్తరం :** షేక్.బీబీ జాన్ ఆస్తి 28.8 అ.లు., **దక్షిణం :** మున్సిపల్ బజారు 28.8 అ.లు., **తూర్పు :** మున్సిపల్ బజారు 33.6 అ.లు., **పడమర :** ఉమ్మడి గల్లీ బజారు 32.6 అ.లు.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం & తేది సమయం	ఈఎండి చివరి తేది & సమయం
Rs. 39,29,652/-	Rs.3,92,965/-	Rs.1,00,000/-	29-10-2024 at 11 AM to 12 Noon	28-10-2024 up to 06:00 p.m

టెండరు-కం-వేలం విక్రయ నియమాలు మరియు నిబంధనలు :

1. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదిలలో వెబ్‌సైట్ https://www.bankeauctions.com లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది.
2. ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ద్వారా https://www.bankeauctions.com తో (https://www.bankeauctions.com తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) పైన ఉన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"కి అనుకూలంగా డ్రా చేయబడిన రిజర్వ్ ధరలో 10% ఇఎమ్‌డి కోసం ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇఎమ్‌డి చెల్లించబడుతుంది. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ మరియు సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనుకుంటున్న బిడ్డర్/కొనుగోలుదారు కింది పత్రాల కాపీలను పొందవలసి ఉంటుంది. i) ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ; ii) పాన్ కార్డ్ యొక్క కాపీ; iii) గుర్తింపు రుజువు/ చిరునామా రుజువు (కెవైసి) అనగా. ఓటరు ఐడి కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ ; అది లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-2 మరియు 3 యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయడం (వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు: అప్పుడు సరిగ్గా పూరించిన తర్వాత మరియు సంతకం చేయడం కూడా అవసరం.
3. లానిగ్ ఐడి మరియు పాస్‌వర్డ్ నెలకొల్పుట, డేటా అప్‌లోడింగ్‌చేయుట, బిడ్ పత్రాలు సమర్పించుట, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్‌పై శిక్షణ/డిమానుస్ట్రేషన్ మొ॥వాటిలో కావలసిన సహకారానికి సంప్రదించండి : **మెసర్స్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోచెం భవనం, భవనం నం.301, గొర్గావ్, హర్యాణా, పిన్ : 122015, ఇమెయిల్ ఐడి:** support@bankeauctions.com, **సపోర్ట్ హెల్ప్‌లైన్ నం.లు. : 124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు. :** sales@bankeauctions.com **7291981129,**
4. వేలంలో ఉంచబడిన శాఖ మరియు ఆస్తులను సందర్శించాలని మరియు ఛార్జీలు, భారాలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని పొందాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడ్డారు. కొనుగోలుదారు తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏదైనా మూడవ పక్ష ప్రయోజనాలను నిర్ధారిస్తారు మరియు అన్ని అంశాలలో తనను తాను/ఆమె/తనను తాను సంతృప్తి పరచుకోవాలి. ఆస్తి పన్నులు, విద్యుత్ బకాయిలు మరియు ఏదైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఆస్తికి జోడించబడి ఉంటే, వాటిని విజయవంతమైన బిడ్డర్(లు)/కాబోయే కొనుగోలుదారులు(లు) నిర్ధారించాలి మరియు చెల్లించాలి. బిడ్డర్(లు)/కాబోయే కొనుగోలుదారు(లు) బిడ్‌లను సమర్పించే ముందు, పైన పేర్కొన్న ఆస్తి/ఆస్తిలకు సంబంధించిన ఇతర సంబంధిత వివరాలకు సంబంధించి తమ స్వంత ఆసక్తితో తనను/ఆమె/తనను తాము సంతృప్తి పరచాలని అభ్యర్థించబడ్డారు.
5. వేలం కోసం ఉద్దేశించిన బిడ్డర్లు వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె తన కోసం వేలం వేస్తున్నట్లు లిఖితపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తిని అనుమతించలేదు.
6. ఉద్దేశించిన బిడ్డర్లు మేనేజర్, మెసెర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520 012, వేలం వేదిక : మెసెర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520012 నుండి టెండర్ ఫారమ్‌లను పొందవచ్చు.
7. "హెచ్‌డిబికి అనుకూలంగా డ్రా అయిన రిజర్వ్ ప్రైస్‌లో 10% ఇఎమ్‌డి కొరకు పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటుగా, అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కి సూచించిన సీల్డ్ ఎన్వలప్‌లలో సూచించిన టెండర్ ఫారమ్‌లో మాత్రమే బిడ్‌లను ఉద్దేశించబడిన బిడ్డర్‌దారులు సమర్పించాలి. ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" 28.10.2024 సా. 6 గం.కు లేదా అంతకంటే ముందు టెండర్-కమ్-వేలం విక్రయానికి తెలియజేయబడింది.
8. ఆస్తి మరియు ఇతర వివరాల తనిఖీ కొరకు కొనుగోలుదారుడు మెసెర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానీపురం, విజయవాడ-520012 వద్ద మహమ్మద్ జమాలుద్దీన్ (891959570), మరియు రాఘవేంద్ర (9848102103) మరియు మహమ్మద్ ఖాసీం (7386748107) మరియు చింతపల్లి సతీష్ (9000249815) సంప్రదించవచ్చు. ఆస్తులను "అది ఎక్కడ ఉంది" మరియు "అది ఏది ఉన్నది" షరతుల ఆధారంగా విక్రయించబడును.
9. సీల్ చేయబడిన టెండర్లు టెండర్-కమ్-ఆక్షన్ సేల్ యొక్క 29-10-2024న ఉ.10:30 గం.కు ఉద్దేశించిన బిడ్డర్ల సమక్షంలో తెరవబడతాయి. సాధారణంగా ఇది క్లోజ్డ్ టెండర్ల ద్వారా జరిగినప్పటికీ, అధీకృత అధికారి తన స్వంత విచక్షణతో, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్‌ని కోట్ చేయాలనుకునే ఆసక్తిగల బిడ్డర్‌ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చు. ఈవెంట్, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి విక్రయం ఇవ్వబడుతుంది. అయితే, విక్రయం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.
10. విజయవంతమైన బిడ్డర్‌దారులు సేల్ మొత్తంలో 25% (చెల్లించిన ఇఎమ్‌డితో సహా) వెంటనే అదే రోజున లేదా అమ్మకం పూర్తయిన తర్వాత తదుపరి పని దినం కంటే ఎక్కువ చెల్లించాలి మరియు సేల్ ధృవీకరించబడిన తేదీ నుండి 15 రోజులలోపు మిగిలిన మొత్తం 75% చెల్లించాలి. విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది.
11. ఇక్కడ నిర్దేశించిన కాలపరిమితిలోపు హోల్‌సేల్ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా విక్రయ ధృవీకరణ పత్రం జారీ చేయబడుతుంది.
12. విజయవంతమైన కొనుగోలుదారు రవాణా కొరకు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులు, అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైనవి చట్టం ప్రకారం వర్తించబడుతుంది.
13. విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థ మరియు స్థానిక సంస్థలకు చెల్లించాలి.
14. అధీకృత అధికారికి టెండర్‌ని అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను బిడ్ చేయడానికి మరియు ఏ కారణం చెప్పకుండానే వేలాన్ని వాయిదా వేయడానికి/వాయిదా చేయడానికి/రద్దు చేయడానికి మరియు విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి మరియు వాటికి కారణం ఇవ్వడానికి, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి పూర్తి హక్కు ఉంటుంది.

ప్రదేశం : విజయవాడ, తేది : 09.10.2024
సం/- అధీకృత అధికారి, మెసర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



బుద్ధదేవ్ భట్టాచార్య వ్యాసాల సంకలనం ఆవిష్కరణ

కొల్‌కతా : ఇటీవల కన్ను మూసిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నాయకుడు బుద్ధదేవ్ భట్టాచార్య రాసిన రాజకీయ వ్యాసాల సంకలనాన్ని మంగళవారం నాడిక్కడ ఆవిష్కరించారు. నేషనల్ బుక్ ఏజెన్సీ (ఎన్‌బిఎ) దీనిని ప్రచురించిన ఈ పుస్తకాన్ని సిపిఎం సీనియర్ నేత బిమన్ బసు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, రాజకీయాలు అవినీతిమయమైన ఈ కాలంలో నిష్కళంకమైన నాయకుడు బుద్ధదేవ్ అని కొనియాడారు. ఆయన చేసిన రచనల ప్రాసంగికత ఎన్నటికీ చెక్కు చెదరదని అన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయన రాసిన వ్యాసాలు ఆయన రాజకీయ దృష్టి ఎంత విశాలమైనదో అర్థమవుతుందన్నారు. 320 పేజీల ఈ పుస్తకంలో 38 వ్యాసాలు ఉన్నాయి.

తెలంగాణ భవన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి ప్రతీక అని అన్నారు. ఈ బతుకమ్మ వేడుకలకు పలువురు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భవన్ల అధికారులు,ఇతర సిబ్బంది, ఢిల్లీలోని తెలుగు ప్రజలు హాజరయ్యారు.

నెల్లూరు జెడ్పీలో ఏకపక్షంగా బదిలీలు

- జెడ్‌పీ చైర్ పర్సన్ పిటిషన్‌పై నేడు విచారణ

ప్రజాశక్తి, అమరావతి

జిల్లా పరిషత్ పరిధిలో పనిచేసే సిబ్బంది, ఉద్యోగుల బదిలీకి తన అనుమతి లేకుండా బదిలీలు చేసిన జెడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) ఉత్తర్వులను రద్దు చేయాలంటూ నెల్లూరు జెడ్పి చైర్పర్సన్ ఆనం అరుణమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ చేయనుంది. జెడ్పి సిఇవో చేసిన మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్లు (ఎంపిడిఓ), జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీపిపి), మండల ప్రజా పరిషత్ (ఎంపిపి)ల్లో పనిచేసే ఉద్యోగుల, సిబ్బంది బదిలీలను అడ్డుకోవాలని పిటిషనర్ హైకోర్టును కోరారు. ఇందులో ప్రతివాదులుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, డైరెక్టర్, జిల్లా కలెక్టర్, జెడ్పీపీ సీఈవోలను చేర్చారు. 2016లో జారీ చేసిన జీవో 594 ప్రకారం చైర్‌పర్సన్‌ను సంప్రదించాకే సీఈవో బదిలీలు చేయాలన్న నిబంధనను నెల్లూరు జెడ్పీ సీఈవో ఉల్లంఘించారనే పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారించనుంది.

బంగ్లా రాజ్యాంగ సమీక్షకు తొమ్మిది మందితో కమిషన్

ఢాకా : బంగ్లాదేశ్ రాజ్యాంగాన్ని సమీక్షించేందుకు తొమ్మిది మంది సభ్యులతో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఈ కమిషన్‌కు బంగ్లాదేశీ-అమెరికన్ ప్రొఫెసర్ అలీ రియాజ్ నేతృత్వం వహిస్తారు. ఇది రాజ్యాంగ సంస్కరణలపై 90 రోజుల్లో ప్రభుత్వానికి తన నివేదిక సమర్పించనుంది. ప్రజలకు అధికారం, ప్రాతినిధ్యం కల్పిస్తూనే సమర్థవంతమైన ప్రజాస్వామ్యం స్థాపించడానికి ప్రస్తుత రాజ్యాంగాన్ని సమీక్షించి, తగు సూచనలను ఈ తొమ్మిది మంది సభ్యుల కమిషన్ చేస్తుంది. తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహ్మద్ యూనస్‌కు ప్రత్యేక సహాయకుడిగా ఉన్న విద్యార్థి ప్రతినిధి మహఫుజ్ ఆలం కమిషన్‌లో సభ్యుడు. ఢాకా యూనివర్సిటీ న్యాయ విభాగం ఆచార్యులు సుమయ్య ఖైర్, మహ్మద్ ఇక్రముల్ హక్, బారిస్టర్ ఇమ్రాన్ సిద్దిక్, సుప్రీం కోర్టు న్యాయవాది షరీఫ్ భుయాన్, బారిస్టర్ ఎం మోయిన్ ఆలం ఫిరోజీ, రచయిత ఫిరోజ్ అహ్మద్, మానవ హక్కుల కార్యకర్త ఎండి ముస్తఫా బిల్లా కూడా కమిషన్‌లో సభ్యులుగా ఉన్నారు.

2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పొడిగింపు

- కేంద్ర మంత్రి వర్గం ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన (పిఎంజికెఎవై)సహా అన్ని ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఫోర్టిఫైడ్ రైస్ ఉచిత పంపిణీ, ఇతర సంక్షేమ పథకాల కొనసాగింపునకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి వర్గం సమావేశం పలు నిర్ణయాలు తీసుకుంది. అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ 2028 డిసెంబర్ వరకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేసేందుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఈ పథకాన్ని మరో నాలుగేళ్ళు పొడిగిస్తున్నామని తెలిపారు. ఆహార సబ్సిడీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులు సమకూర్చుతుండడంతో 'పిఎంజికెఎవై' ద్వారా బియ్యంలో పోషకాల చేరిక కేంద్రీయ పథకంగా కొనసాగుతుందని అన్నారు. ఏప్రిల్ 2022లో ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఈఎ) ఈ పథకాన్ని ఆమోదించిందని, ఇప్పటికే మూడు విడతలుగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.17,082కోట్లు ఖర్చు చేస్తుందని, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ప్రకారం.. సాధారణ బియ్యంలో పోషకాలను జోడించి ఫోర్టిఫైడ్ రైస్ తయారు చేస్తారని తెలిపారు. ప్రజల ఆహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సూక్ష్మపోషకాలు జోడిస్తారని అన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ నాణ్యతను పరీక్షించేందుకు 27 ఎన్ఎబిఎల్ ల్యాబ్స్‌ను వినియోగిస్తామని, విటమిన్ మినరల్ ప్రీమిక్స్ టెస్టింగ్ కోసం 11 ఎన్ఎబిఎల్ ల్యాబ్‌లు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన సప్లై చైన్ డవలప్‌మెంట్ కోసం రూ.11,000 కోట్లు పెట్టుబడి చేస్తామని మంత్రి తెలిపారు.

లోథాల్‌లో నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, దీనివల్ల 22,000 ఉద్యోగాల వస్తాయని తెలిపారు. వివిధ దశల్లో ఈ ఎన్ఎంహెచ్‌సిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్రవేసిందని అన్నారు. రూ.4,406కోట్లతో 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి చేపట్టనున్నట్లు తెలిపారు.

హర్యానా ఫలితాలపై విశ్లేషణ

- జమ్మూలో గెలుపు.. రాజ్యాంగం సాధించిన విజయం: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియపై తమకు అందిన ఫిర్యాదుల గురించి ఎన్నికల కమిషన్‌కు తెలియజేస్తామన్నారు. 'హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటి గురించి ఎన్నికల సంఘానికి తెలియజేస్తాం. హర్యానాలో పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించిన కార్యకర్తలు, నేతలు.. ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది' అని రాహుల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట్ల కమలం పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్ కేవలం 37 సీట్లకే పరిమితమైంది. ఈ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈసీ పనితీరుతోపాటు ఈవీఎంలపైనా ఆరోపణలు చేస్తున్నారు.జమ్మూ ఎన్నికల ఫలితాలపై కూడా రాహుల్ స్పందించారు. ఆ ప్రాంత ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు రాజ్యాంగం సాధించిన విజయంగా అభివర్ణించారు.

రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

స్టాక్‌హోం : ప్రొటీన్ పరిశోధనలకు గానూ రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి లభించింది. ప్రొటీన్ డిజైన్, నిర్మాణాల డీ కోడింగ్‌కు డేవిడ్ బాకర్, డెన్నిస్ హస్సాబిస్, జాన్ ఎం.జంపర్‌లతో కలిసి ఈ బహుమతిని పంచుకోనున్నారు. రాయల్ స్వీడిష్ అకాడమీ బుధవారం ఈ అవార్డును ముగ్గురికి ప్రకటించింది. బహుమతిలో సగ భాగాన్ని డేవిడ్ బాకర్‌కు లభించగా, మిగతా సగ భాగాన్ని మిగిలిన ఇద్దరు పంచుకోనున్నారు. ప్రొటీన్‌ను, ప్రొటీన్ నిర్మాణాన్ని రూపొందించే అమినో ఆమ్లాల క్రమాన్ని అనుసంధానించే ఈ పరిశోధనలకు గుర్తింపు లభించిందని కెమిస్ట్రీ విభాగానికి నోబెల్ కమిటీ ఛైర్మన్ హెనర్ లింకె చెప్పారు. బాకర్ అభివృద్ధిపరిచిన ప్రొటీన్ల రకాలు అబ్బురపరిచే విధంగా వున్నాయని కమిటీ మాజీ ఛైర్మన్ జాన్ అక్విస్ట్ తెలిపారు. ఈ సాంకేతికతతో ఏ తరహా ప్రొటీన్‌ను అయినా దాదాపు నిర్మించవచ్చన్నారు. లక్షలాది ప్రొటీన్ల నిర్మాణాలను ఊహించగల కృత్రిమ మేధస్సు నమూనాను అభివృద్ధిపరచడంలో పాలు పంచుకున్న హస్సాబిస్, జంపర్‌లకు మిగిలిన సగ భాగం బహుమతి దక్కింది.

సొంత గనులు కేటాయింపుతోనే స్టీల్‌ప్లాంట్‌కు పునరుజ్జీవం

- సెయిల్ నిర్వహణలోకి తీసుకెళ్లాలి
- ఈ రెండు మార్గాలు తప్ప, మరే మార్గం లేదు
- ఇప్పటికే రెండు సార్లు భేటీ అయినా ఎటువంటి స్పష్టమైన ప్రకటన లేదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడంతోనే పునరుజ్జీవం తీసుకురాగలరు. అలాగే సెయిల్‌లో విలీనం చేయడం లేదా సెయిల్ నిర్వహణలోకి స్టీల్‌ప్లాంట్‌ను తీసుకెళ్లడం మినహా మరో మార్గం లేదు. ఇంకే మార్గమైనా వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు దానివల్ల ఒరిగేదేమీ ఉండదు. అది తాత్కాలికంగా తప్పించుకోవడానికే చేసినట్టు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సి ఉంది. అప్పుడే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పే శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ప్రభుత్వ రంగ సంస్థలకు సొంత గనులు కేటాయించాలని చట్టం స్పష్టంగా చెబుతుంది. అయినప్పటికీ ప్రైవేట్ కంపెనీలకు సొంత గనులు ఉన్నా, నవరత్న పరిశ్రమల్లో ఒకటైన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ఇంతవరకు సొంత గనులు లేవు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా సహాయ నిరాకరణ పాటిస్తున్నది. టిడిపి, జనసేన నేతలు ఎన్నికల ప్రచారంలో స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో కూడా దీనినే పునరుద్ఘాటించారు. అయితే అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు స్టీల్‌ప్లాంట్‌పై నిర్మాణాత్మక చర్యలు చేపట్టలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు సార్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిలతో భేటీ అయ్యారు. కానీ ఎటువంటి స్పష్టమైన ప్రకటన వెలువడలేదు. ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించినప్పుడు, ప్రైవేటీకరణ చేయమని చెప్పి వెళ్లిపోయారు. తరువాత 4 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో కార్మికులు పోరాటాన్ని ఉధృతం చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వం, విశాఖ యాజమాన్యం తాత్కాలికంగా వెనక్కి తగ్గింది. ఆ సమయంలో రాష్ట్రంలోని అధికారంలో ఉన్న టిడిపి, జనసేన కార్మికులకు మద్దతు తెలపకపోగా, కనీసం నోరెత్తలేదు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సహా ఏడుగురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో తాను స్టీల్‌ప్లాంట్ అంశంపై చర్చించానని సిఎం తెలిపారు. అయితే దీనికి సంబంధించి ఇటు చంద్రబాబు నుంచి గానీ, అటు కేంద్ర మంత్రి కుమార స్వామి నుంచిగానీ ఎటువంటి నిర్మాణాత్మక ప్రకటన వెలువడలేదు. ఇది జఠిలమైన సమస్య అని పేర్కొన్న చంద్రబాబు, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామని తెలిపారు. అయితే ఆ ప్రత్యామ్నాయ మార్గాల్లో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడం, స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం, లేకపోతే సెయిల్ నిర్వహణలోకి తీసుకురావడం వంటివి ఉన్నాయా? అంటే సమాధానం లేదు.

సొంత గనులు కేటాయించడమే పరిష్కారం

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడమే పరిష్కార మార్గమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. లాభాల్లో ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను తన సామర్థ్యాన్ని తగ్గిస్తున్నారని, సొంత గనులే కనుక ఉంటే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ లాభాల్లో వెళ్తుందని అన్నారు. స్టీల్‌ప్లాంట్ సామర్థ్యాన్ని తగ్గేటట్లు కేంద్ర ప్రభుత్వమే చేస్తోందని విమర్శించారు. సెయిల్‌లో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేయడానికి కేంద్రప్రభుత్వానికి నొప్పేంటని ధ్వజమెత్తారు. సెయిల్‌లో ప్లాంట్ విలీనంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. బ్యాంకులను విలీనం చేసినప్పుడు, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో ఎందుకు విలీనం చేయటం లేదని ప్రశ్నించారు. హెచ్‌పిసిఎల్‌ను ఒఎన్‌జిసిలో విలీనం చేసినప్పుడు, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం ఎందుకు చేయరని ప్రశ్నించారు. ఈ ప్రక్రియ ఆలస్యం చేసేకొద్దీ స్టీల్‌ప్లాంట్‌కు ప్రతి రోజూ రూ.13 కోట్లు నష్టం వస్తుందని అన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు అప్పులు ఇవ్వడం పరిష్కారం కాదని, ఎందుకంటే అప్పులకు వడ్డీలు పెరిగి మరింత నష్టం జరుగుతాదని అన్నారు.

ఫ్లోరిడాను వణికిస్తున్న మిల్టన్ తుపాను

- ట్రాఫిక్ జామ్, ఇంధన కొరతతో అవస్థలు
- తెల్లవారు జామున తీరాన్ని దాటే అవకాశం
- విదేశీ పర్యటనను రద్దుచేసుకున్న బైడెన్

ఫ్లోరిడా : హరికేన్ మిల్టన్ ఫ్లోరిడా ప్రజలను వణికిస్తోంది. తుపాను సృష్టించే బీభత్సాన్ని దృష్టిలో వుంచుకుని అధికారులు జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో వేలాదిమంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తుండడంతో మంగళవారం పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్‌లు, ఇంధన కొరత వంటివి తలెత్తాయి. టంపా బే ఏరియాలోకి తుపాను దూసుకురావడానికి ముందుగానే 10లక్షల మందికి పైగా ప్రజలను అక్కడ నుండి వెళ్ళిపోవాల్సిందిగా అధికారులు ఆదేశించారు. ఇప్పటివరకు నమోదైన అట్లాంటిక్ మహాసముద్రంలోని భీకర తుపానల్లో ఒకటిగా మిల్టన్‌ను భావిస్తున్నారు. బుధవారం పొద్దుపోయిన తర్వాత లేదా గురువారం తెల్లవారు జాము నాటికి ఈ తుపాను తీరాన్ని దాటవచ్చని అంచనా వేశారు. దీంతో జన సాంద్రత ఎక్కువగా వుండే ఫ్లోరిడా పశ్చిమ తీర ప్రాంతం వ్యాప్తంగా హెచ్చరికలు జారీ అయ్యాయి. రెండు వారాల క్రితమే హెలెన్ తుపాను ఈ ప్రాంతాన్ని కకావికలం చేసింది. దాన్నుండి తేరుకోకముందే మళ్లీ మిల్టన్ తుపాను విరుచుకుపడుతోంది. మిల్టన్ ధాటికి గంటకు 270కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తున్నాయి. దీని తీవ్రతను బట్టి 5వ నెంబరు కేటగిరీగా వర్గీకరించారు.

యుద్ధాన్ని ఆపాలంటూ న్యూయార్క్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అమెరికన్లు

పాలస్తీనాకు సంఘీభావంగా

విద్యార్థులు, కార్మికుల నిరసనలు

లండన్ : గాజాలో ఏడాదికి పైగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని నిరసిస్తూ మంగళవారం అమెరికా, బ్రిటన్ తదితర దేశాల్లో కార్మికులు, విద్యార్థులు పెద్దయెత్తున నిరసన గళాన్ని వినిపించారు. పని ప్రదేశాలు, యూనివర్శిటీలు, పాఠశాలల్లో నిరసన దినాన్ని పాటించారు. ఇజ్రాయిల్‌తో ఆయుధ వ్యాపారాన్ని విరమించాలని వారు తమ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. స్టాప్ ది వార్ ట్రేడ్ యూనియన్ నెట్‌వర్క్ ఇచ్చిన పిలుపునందుకు బ్రిటన్‌లో కార్మికులు పని ప్రదేశాల్లో ర్యాలీలు, సమావేశాలు, సభలు నిర్వహించారు. విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. బ్రిటన్‌లో అత్యంత పెద్దదైన కార్మిక సంఘం యూనిసన్ ఈ కార్యాచరణకు మద్దతిచ్చింది.స్టాప్ ది వార్ వైస్ చైర్మన్ క్రిస్ నినెహమ్ మాట్లాడుతూ, ఊచకోతకు పాల్పడేవారితో ప్రభుత్వం కుమ్మక్కు కావడాన్ని నిరసిస్తున్నామని పేర్కొన్నారు. బ్రిస్టల్ స్కూల్ స్ట్రైక్ ఫర్ పాలస్తీనా సహ నిర్వాహకుడు ఒకరు మాట్లాడుతూ, మెజారిటీ ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం ప్రతిబింబించనపుడు పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ప్రజలు వీధుల్లోకి వస్తారని అన్నారు.

42వేలకు చేరిన మృతులు

ఉత్తర గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడుల్లో డజన్ల సంఖ్యలో పాలస్తీనియన్లు మరణించారని, గత ఏడాది కాలంగా సాగుతున్న ఈ రాక్షస దాడుల్లో ఇప్పటివరకు 42వేల మంది పాలస్తీనీయులు చనిపోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. . జాబాలియాలో భీకరంగా దాడులు బుధవారం కూడా కొనసాగాయి.. ఉత్తర గాజా ప్రజలకు మానవతా సహాయం అందకుండా రోడ్లను మూసివేసింది. బాంబు దాడులు ఉధృతంగా కొనసాగుతున్నాయని, సామాన్య పౌరులే లక్ష్యంగా వారి ఇళ్ళపై దాడులు జరుగుతున్నాయని, ప్రజలు భీతిల్లిపోతున్నారని గాజా వర్గాలు తెలిపాయి.

నెతన్యాహుకు బైడెన్ ఫోన్

ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య బైడెన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్ చమురు క్షేత్రాలపై ఇజ్రాయిల్ దాడి చేస్తుందని గత వారం బైడెన్ చేసిన వ్యాఖ్యలు ముడి చమురు ధరలకు ఆజ్యం పోయడానికి, అలాగే స్టాక్ మార్కెట్ల పతనానికి కారణమయ్యాయి. దీంతో బైడెన్ స్వరం మార్చారు. ఇరాన్ చమురు క్షేత్రాలపై దాడికి బదులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతకాలని ఇజ్రాయిల్ ప్రధానికి ఆయన సూచిస్తున్నట్లు వార్తలొచ్చాయి.

సౌదీ అరేబియాతో ఇరాన్ చర్చలు

గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయిల్ దాడులను అంతమొందించే విషయమై చర్చించేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి బుధవారం సౌదీ అరేబియాకు బయల్దేరి వెళ్లారు.

హర్యానా అసెంబ్లీకి 13 మంది మహిళా ఎమ్మెల్యేలు

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈనెల 8 వెలువడ్డాయి. అయితే, ఈ ఫలితాల్లో మహిళా ప్రజా ప్రతినిధుల సంఖ్య ఆందోళనను కలిగిస్తున్నది. తక్కువ సంఖ్యలో స్త్రీలు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. మొత్తం 90 స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీలో ఎన్నికైలన మహిళల సంఖ్య 13 మాత్రమే. రాష్ట్ర చరిత్రలో ఇదే సంఖ్యలో మహిళలు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావటం రెండో సారి. ఇక ఈ 13 మందిలో ఐదుగురు బిజెపికి చెందినవారున్నారు. ఆ పార్టీ ఈ ఎన్నికల్లో 10 మంది మహిళలకు టిక్కెట్లు ఇచ్చింది. అంటే, ఆ పార్టీ స్ట్రైక్‌రేట్ 50 శాతంగా ఉన్నది. బీజేపీ కంటే ఎక్కువగా 12 మంది మహిళలను బరిలో దింపిన కాంగ్రెస్.. ఏడుగురిని గెలిపించుకున్నది. స్ట్రైక్ రేట్ 58 శాతం కంటే ఎక్కువగా ఉన్నది. ఆప్ 11 మంది మహిళలను నిలబెట్టినా.. ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. హర్యానాలో ఈ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఎన్నికైన మొత్తం మహిళా ఎమ్మెల్యేల సంఖ్య 100కు చేరుకున్నది. 1966లో పంజాబ్ నుంచి విడిపోయిన హర్యానా.. 1967లో మొదటి ఎన్నికలను చూసింది. ఎమ్మెల్యేలుగా గెలిచిన మహిళల్లో భారత్‌లోనే అత్యంత సంపన్న మహిళ సావిత్రి జిందాల్ ఉన్నారు. ఈమె స్వతంత్ర అభ్యర్థిగా హిసార్ నుంచి పోటీచేసి విజయం సాధించారు. అలాగే, కాంగ్రెస్ తరపున జులనా అసెంబ్లీ నియోజకవర్గాన్ని గెలుచుకున్న ఒలంపియన్ వినేశ్ ఫోగట్ ఉన్నారు.

లైంగికదాడి కేసులో దోషికి ఆరుసార్లు పెరోల్

- రెండేండ్లలో పదిసార్లు జైలు నుంచి బయటకు
- జైలు అధికారికి కమలం అండ
- బిజెపి ఎమ్మెల్యేగా గెలుపు

ఛండీగఢ్ : డేరా సచ్చా సౌదా బాబా, లైంగికదాడి కేసులో దోషి అయిన గుర్మీత్ రామ్ రహీమ్‌కు ఆరుసార్లు పెరోల్ మంజూరైంది. మోడీ సర్కార్ డైరెక్షన్‌తో బయటకు వచ్చి బరిలో దిగిన బీజేపీ అభ్యర్థి కం జైలు అధికారి గెలవటానికే పనిచేసినట్టు సమాచారం. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు జైలు అధికారి పదవికి రాజీనామా చేసిన సునీల్ సాంగ్వాన్ బిజెపిలో చేరారు. దాద్రీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన, కాంగ్రెస్ అభ్యర్థి మనీషా సాంగ్వాన్‌పై 1,957 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ సీటును బిజెపి గెలుచుకోవడం ఇదే తొలిసారి. 2014లో స్వతంత్ర అభ్యర్థి సోమ్‌వీర్ సంగ్వాన్ దాద్రీ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. 2009లో ఇండియన్ నేషనల్ లోక్ దళ్‌కు చెందిన రాజ్‌దీప్ ఫోగట్ ఈ సీటును దక్కించుకున్నారు. కాగా డేరా సచ్చా సౌదా చీఫ్, లైంగికదాడి కేసులో దోషి అయిన బాబా గుర్మీత్ రామ్ రహీమ్ గత రెండేండ్లలో పదిసార్లు జైలు నుంచి బయటకు వచ్చారు. తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సెప్టెంబర్ నెలలో ఆయనకు 21 రోజులు పెరోల్ మంజూరైంది. అక్టోబర్ 5న జరిగిన హర్యానా పోలింగ్‌లో ఓటు వేసేందుకు రామ్ రహీమ్‌ను అక్టోబరు 2న జైలు నుంచి విడుదల చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీకి ఓటు వేయాలని ఆరు జిల్లాల్లో విస్తరించిన తన మద్దతుదారులు, అనుచరులకు ఆయన చెప్పినట్టు వార్తలు వచ్చాయి. మరోవైపు హర్యానాలో బిజెపి హ్యాట్రిక్ సాధించడానికి రామ్ రహీమ్ కీలకంగా వ్యవహరించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసే ఆయనను ఎన్నికల సమయంలో జైలు నుంచి విడుదల చేయడం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించడమే నని కాంగ్రెస్ ఆరోపించింది. ఎన్నికల కమిషన్ (ఈసీ)కు ఈ మేరకు ఫిర్యాదు చేసింది.

ఐకానిక్ భవనాల ప్లాన్లపై సమీక్ష

- చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధానిలో ఐకానిక్ భవనాల ప్లానుపై సమీక్ష చేస్తున్నామని, వాటినే కొనసాగించాలా ? లేక అంతకంటే మెరుగైన ప్లానులు ఇంకేమైనా ఉన్నాయా అనే అంశాలను పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. గతంలో తీసుకున్న మాస్టర్ ప్లాను ఇప్పటికి ఏడేళ్లు దాటిపోతోందని, అనేక మార్పులు చేర్పులు వచ్చాయని, ప్రస్తుతం ఉన్నదాని కంటే అధునాతన ప్లాను వస్తే పరిశీలిస్తామని అన్నారు. ఐకానిక్ భవనాలు నిర్మాణం స్థలంలో మార్పు ఉండదని, ప్లానులో ఏమైనా మార్పులు ఉంటే వాటిని పరిశీలిస్తామని తెలిపారు. ప్లాను అమలు చేసే కన్సల్టెంట్లను కూడా గత పాలకులు తరిమేశారని, వారిని తిరిగి తెప్పించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. సుర్బానా కంపెనీ గతంలో మాస్టర్‌ప్లాను ఇచ్చిందని, దానిపై కేసులు పెట్టి వేధించడంతో వారు వెళ్లిపోయారని అన్నారు. అలాగే అమరావతికి కేంద్రం ఇస్తామన్న నిధులు ఇచ్చేందుకు సిద్ధంగానే ఉందని, ప్రపంచబ్యాంకు, ఎఐఐబి సంస్థలు కూడా సిద్ధపడ్డాయని త్వరలోనే నిధులు వస్తాయని అన్నారు. అడిగినదానికన్నా ఎక్కువ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతి విషయంలో కేంద్రం కూడా సుహృద్భావంతోనే ఉందని చెప్పారు. రాష్ట్ర అవసరాల రీత్యా కేంద్రాన్ని ఎన్నిసార్లు కలవాలంటే అన్నిసార్లు కలుస్తామని చెప్పారు. మరో మూడేళ్లలో అమరావతి నిర్మాణాలు పూర్తి చేయాలనే ఆలోచన ఉందని వివరించారు. విజయవాడ వరదలకు సంబంధించి అన్ని డిపార్టుమెంట్లతో సర్వే చేయించామని వివరించారు. త్వరలోనే దీనిపై నివేదిక సిద్ధమవుతుందని, అనంతరం ఏమిచేయాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆక్రమణల అంశంపై మంత్రుల స్థాయిలో చర్చ జరుగుతుందని వివరించారు. విజయవాడలో ఆక్రమణలు సర్వే అధికారులు గుర్తించారని చెప్పారు.

శామ్‌సంగ్ కార్మికులపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ ఉపాధ్యక్షుడు ఎ.ఎస్.సౌందరరాజన్, రాష్ట్ర కార్యదర్శి ఇ.ముత్తుకుమార్‌లను అరెస్టు చేశారని సిఐటియు తెలిపింది. కార్మికుల ప్రాథమిక హక్కును నిరాకరిస్తున్న శామ్‌సంగ్ యాజమాన్యాన్ని కాపాడేందుకు తమిళనాడు మంత్రులు ముగ్గురు యత్నిస్తున్నారని సిఐటియు విమర్శించింది. వర్క్స్ కమిటీ పేరుతో కొద్ది మంది కార్మికులతో ఒప్పందాన్ని కుదుర్చుకునేలా చేసేందుకు యాజమాన్యం వేస్తున్న ఎత్తులు పారనీయబోమని హెచ్చరించింది.

ఏం జరిగింది...?

ప్లాంటులో యూనియన్‌ను ఏర్పాటు చేసుకోవడానికి మెజారిటీ కార్మికులు తీర్మానించారు. అందుకోసం కార్మిక సంఘాల చట్టం, 1926 కింద కార్మిక సంఘ నమోదుకు దరఖాస్తు కూడా చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు దీన్ని రిజిస్టర్ చేయలేదు. యూనియన్ ఏర్పాటును గుర్తించలేదు. వర్క్స్ కమిటీ పేరుతో నాటకాలాడుతోందని సిఐటియు విమర్శించింది. యూనియన్ రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో వున్నందున ఇది చట్టవిరుద్ధమని పేర్కొంది. యూనియన్ గుర్తింపునకు సంబంధించి యూనియన్ ప్రతినిధులతో చర్చించడానికి యాజమాన్యం తిరస్కరించడం దేశ చట్టాలను ఉల్లంఘించడమేనని, ఐఎల్‌ఓ ఒప్పందం సిఓ87ను, ఫ్రీడమ్ ఆఫ్ అసోసియేషన్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ రైట్ టు ఆర్గనైజ్ కన్వెన్షన్-1948ని, సిఓ98 ఒప్పందాన్ని, సమిష్టి బేరసారాల ఒప్పందం-1949లను అతిక్రమించడం కిందకు వస్తుందని సిఐటియు తెలిపింది. సమ్మె చేస్తున్న శామ్‌సంగ్ కార్మికులను సంఘీభావంగా దేశవ్యాప్తంగా మంగళవారం సిఐటియు నిరసనలు నిర్వహించింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరింది.

పరిహారం కొందరికే...

(మొదటి పేజీ తరువాయి)

కూడా సాంకేతిక కారణాల వలన వేలాది మంది రైతులకు పేమేంట్ జరగలేదని సమాచారం.

అందుకే..

పంట నష్టాలపై ప్రభుత్వం హడావిడి చేసింది. దాంతో క్షేత్ర స్థాయి సిబ్బంది వాస్తవ నష్టాలను నమోదు చేయకుండా ఆదరాబాదరగా ప్రభుత్వానికి నివేదికలు పంపారు. పారదర్శకత పాటించలేదు. లబ్ధిదారుల జాబితాలను బహిరంగంగా వెల్లడించ లేదు. అసలు తమ పేరు ఉందో లేదో చెప్పేనాథుడు లేడు. ఎక్కడైనా రైతులు ఆందోళన చేస్తే ఆధార్ నెంబర్ బేస్‌గా అరకొర సమాచారం ఇస్తున్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో 33 శాతం, అంతకంటే ఎక్కువ పంట నష్టం జరిగితేనే పరిహారం ఇస్తామన్న స్పష్టత ఇవ్వలేదు. కానీ అంతర్గతంగా ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో మాత్రం ఆ నిబంధనను అమలు చేయాలని ఆదేశించారు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డిఆర్‌ఎఫ్) రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. దాంతో లక్షల మంది రైతులు ప్రభుత్వ పరిహారాన్ని కోల్పోయారు. బుడమేరు, ఏలేరు, కృష్ణా, గోదావరి నదులకు పోటెత్తిన వరదలకు, భారీ వర్షాల వలన డెల్టాలలో డ్రైన్ల ముంపునకు ప్రధానంగా వరి పంట నీట మునిగింది. వారం పది రోజులు నీటిలోనే వరి చేలున్నాయి. దిగుబడి బాగా తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. పత్తి, ఇతర పంటల విషయంలోనూ అంతేనంటున్నారు. కానీ ఎన్యూమరేషన్ అధికారులు నీరు తీస్తే పంటలకు అంత డ్యామేజి ఉండదంటూ పరిహారానికి అనర్హులను చేశారని రైతులు ఆవేదన చెందుతున్నారు.

చెలరేగిన హర్మన్, మంధాన

- శ్రీలంకపై 82పరుగుల తేడాతో ఘన విజయం
- మహిళల టి20 ప్రపంచకప్

దుబాయ్: ఐసిసి మహిళల టి20 ప్రపంచ కప్‌లో హర్మన్‌ప్రీత్ సేన తొలిసారి జూలు విదిలించింది. భారీ రన్‌రేట్ లక్ష్యంగా శ్రీలంక మహిళలతో పోరుకు సిద్ధమైన భారత బ్యాటర్లు 82పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సెమీస్ రేసులో నిలిచింది. గ్రూప్-ఎ చివరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై గెలిస్తే సెమీస్ ఛాన్స్ దక్కనుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన హర్మన్‌ప్రీత్ సేన నిర్ణీత 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 172పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేశారు. ఛేదనలో శ్రీలంక జట్టు 19.5ఓవర్లలో 90పరుగులకే ఆలౌట్ చేసింది. అరుంధతి రెడ్డి, శోభనకు మూడేసి వికెట్లు, రేణుకకు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్మన్‌ప్రీత్‌కు దక్కింది. ఈ గెలుపుతో భారత్ గ్రూప్-ఎలో 3మ్యాచ్‌లు ముగిసేసరికి 4పాయింట్లతో ప్రస్తుతం 2వ స్థానంలో ఉంది. తొలుత ఓపెనర్లు స్మృతి మంధాన(50), షఫాలీ వర్మ(43) తొలిసారి అదిరే ఆరంభమివ్వగా.. చివర్లో హర్మన్‌ప్రీత్ కౌర్(52 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. ఆఖరి ఓవర్లో వరుసగా రెండు బంతుల్ని బౌండరీకి పంపి అర్ధ శతకంతో జట్టు స్కోర్ 170 దాటించింది. ఈ టి20 ప్రపంచ కప్‌లో ఇదే అత్యధిక స్కోర్. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూడగా.. ఆ తర్వాత పాకిస్థాన్‌పై గెలిచాము చాలు అన్న ఫీలింగ్. ఈ దశలో మూడో మ్యాచ్‌లో లంకను దాటితేగానీ సెమీస్ చేరడం కష్టమనే దశలో భారత అమ్మాయిలు బ్యాట్ ఝుళిపించారు. లంక స్పిన్నర్లు దీటుగా ఎదుర్కొంటూ లెగ్ సైడ్‌లో బౌండరీలు బాదేసింది. దాంతో.. టీమిండియా స్కోర్ వడివడిగా.. 150 దాటేసింది. ఆఖరి మూడు ఓవర్లలో మరింత రెచ్చిపోయిన కౌర్ బౌండరీలతో విరుచుకుపడింది. రీచా ఘోష్(6) అండగా ధనాధన్ ఆడింది. చివరి ఓవర్లో రెండు ఫోర్లతో అర్ధ సెంచరీ సాధించిన ఆమె లంకకు 173 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. శ్రీలంక కెప్టెన్ ఆటపట్టు, కాంచనకు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

ఇండియా మహిళల ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (సి)గుణరత్నే (బి)ఆటపట్టు 43, మంధాన (రనౌట్) కాంచన/ఆటపట్టు 50, హర్మన్‌ప్రీత్ (నాటౌట్) 52, రోడ్రిగ్స్ (సి)ప్రభోధన (బి)కాంచన 16, రీచా (నాటౌట్) 6, అదనం 5. (20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 172పరుగులు. **వికెట్ల పతనం:** 1/98, 2/98, 3/128 **బౌలింగ్:** ప్రియదర్శిని 2-0-11-0, సుగంధిక 3-0-29-0, ప్రభోధని 3-0-32-0, కవిషా 2-0-11-0, రణవీరా 3-0-26-0, ఆటపట్టు 4-0-34-1, కాంచన 3-0-29-1.

బంగ్లాదేశ్ మహిళల ఇన్నింగ్స్: వైష్ణవి (సి)రాధా (బి)రేణుక 0, ఆటపట్టు (సి)దీప్తి (బి)శ్రేయాంక 1, దిల్హరి (సి)రేణుక (బి)అరుంధతి 21, అన్షుక (స్టంప్) రీచా (బి)శోభన 20, నీలాక్షి (సి)షెఫాలీ (బి)అరుంధతి 8, కాంచన (సి)రాధా (బి)అరుంధతి 19, సుగంధిక (సి)రీచా (బి)శోభన 1, ఇనోషి (సి)రాధా (బి)శోభన 1, ఉదేషికా (సి)మంధాన (బి)దీప్తి 9, ఇనోకా (నాటౌట్) 2, అదనం 5. (19.5ఓవర్లలో ఆలౌట్) 90పరుగులు. **వికెట్ల పతనం:** 1/0, 2/4, 3/6, 4/43, 5/57, 6/58, 7/61, 8/65, 9/86, 10/90 **బౌలింగ్ :** రేణుకా 4-0-16-2, శ్రేయాంక 4-0-15-1, దీప్తి 3.5-0-16-1, అరుంధతి 4-0-19-3, శోభన 4-0-19-3.

సెమీస్‌కు చేరువలో దక్షిణాఫ్రికా

స్కాట్లాండ్‌పై 80పరుగుల తేడాతో గెలుపు

దుబాయ్: ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ సెమీస్‌కు దక్షిణాఫ్రికా జట్టు చేరువైంది. బుధవారం జరిగిన గ్రూప్-బి లీగ్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా మహిళల జట్టు 80పరుగుల తేడాతో స్కాట్లాండ్ మహిళలపై ఘన విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై నెగ్గిన దక్షిణాఫ్రికా.. ఆ తర్వాత ఇంగ్లండ్ చేతిలో ఓడింది. మూడో లీగ్ మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై నెగ్గిన దక్షిణాఫ్రికా.. చివరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై గెలిస్తే సెమీస్ ఛాన్స్ దక్కనుంది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా ఓపెనర్లు తంజిమ్ బ్రిట్స్(43), లారా వొల్వార్డ్ట్(40)లు బౌండరీలతో విరుచుకుపడ్డారు. ఆల్‌రౌండర్ మరినే కాప్(43) సైతం చితక్కొట్టింది. దాంతో, దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. భారీ ఛేదనలో స్కాట్లాండ్ తడబడింది. లిస్టర్(12), ఫ్రేజర్(14) మాత్రమే రెండంకెల స్కోర్ చేయగా.. మిగిలిన బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. దీంతో స్కాంట్లాండ్ 17.5ఓవర్లలో 86 పరుగులకు ఆలౌటైంది. మరినే కాప్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

ఇంగ్లండ్ 492/3

ముల్తన్: పాకిస్తాన్-ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఇరుజట్ల బ్యాటర్లు సెంచరీలతో కదం తొక్కుతున్నారు. పాకిస్తాన్ జట్టులో షఫీక్, మసూద్, అఘా సల్మాన్ సెంచరీలు సాధించగా.. ఇంగ్లండ్ జట్టులో రూట్ (176), బ్రూక్(141) అజేయ శతకాలతో మెరిసారు. దీంతో మూడోరోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ జట్టు 3వికెట్ల నష్టానికి 492పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ జట్టు 556పరుగులు చేయగా.. ఇంగ్లండ్ మరో 64పరుగులు కొట్టాల్సి ఉంది.

చరిత్ర సృష్టించిన మహిళల టిటి జట్టు

అస్టానా(కజకిస్తాన్): ఆసియా మహిళల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో మనిక బత్రా, ఐహికా, సుతీర్థ ముఖర్జీలతో కూడిన భారత టిటి జట్టు చరిత్ర సృష్టించింది. భారత్‌కు కాంస్య పతకాన్ని ఖాయం చేసి భారత మహిళల టిటి జట్టు ఈ ఫీట్‌ను సాధించింది. బుధవారం జరిగిన సెమీఫైనల్లో భారత్ 1-3తేడాతో జపాన్ చేతిలో ఓటమి పాలైంది. మరో మ్యాచ్‌లో చైనా 3-0తో హాంకాంగ్‌ను చిత్తుచేసింది. సెమీస్‌లో ఓడిన ఇరుజట్లకు కాంస్య పతకాలు దక్కనున్నాయి. ఈ టోర్నీ చరిత్రలో భారత్‌కు ఓ పతకంకు దక్కడం ఇదే తొలిసారి. సెమీస్ తొలి సింగిల్స్‌లో ఐహిక 2-3 (8-11, 11-9, 8-11, 13-11, 7-11)తో మివా హరిమ్ చేతిలో ఓడింది. రెండో సింగ్స్‌లో సుతీర్థ 3-0 (11-9, 11-4, 15-13) ఓడింది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో మనిక బత్రా 3-1 (11-3, 6-11, 11-2, 11-3)తో ఓటమిపాలైంది. ఇక భారత పురుషులు క్వార్టర్‌ఫైనల్లో కజకిస్తాన్‌తో తలపడనున్నారు.

బ్యాటింగ్‌లో మెరిసిన నితీశ్, రింకు

- అర్ధసెంచరీతో కదం తొక్కిన తెలుగు తేజం
- బంగ్లాదేశ్‌పై 86పరుగుల తేడాతో ఘన విజయం
- సిరీస్ 2-0తో కైవసం

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నితీశ్ (74)

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన టీమిండియా.. టి20 సిరీస్‌నూ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో చేజిక్కించుకుంది. తొలి టి20లో ఘన విజయం సాధించిన టీమిండియా.. బుధవారం అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగిన రెండో టి20లో బంగ్లాదేశ్‌పై 86పరుగుల తేడాతో గెలిచింది. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి(74), రింకూ సింగ్(53)లు బంగ్లాదేశ్ బౌలర్లను ఊచకోత కోయగా.. హార్దిక్ పాండ్యా(32) మరోసారి సూపర్ బ్యాటింగ్‌తో అలరించాడు. బౌలింగ్‌లో నితీశ్(2/23)తో పాటు వరుణ్ చక్రవర్తి(2/19) చెలరేగగా బంగ్లా 135 పరుగులకే పరిమితమైంది. దాంతో, టీమిండియా 86 పరుగుల తేడాతో జయభేరి మోగించి సిరీస్‌ను చేజిక్కించుకుంది. మూడో, చివరి టి20 హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో శనివారం జరగనుంది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను నితీశ్ కుమార్ రెడ్డి, రింకూ సింగ్ కలిసి ఆదుకున్నారు. వీరిద్దరూ అర్ధసెంచరీలతో రాణించారు. నితీశ్ కుమార్(74; 34బంతుల్లో 4ఫోర్లు, 7సిక్సర్లు), రింకు సింగ్(53; 29బంతుల్లో 5ఫోర్లు, 3 సిక్సర్లు) ధనా ధన్ బ్యాటింగ్‌తో చెలరేగారు. మరోవైపు రింకూ సింగ్(53; 29బంతుల్లో 5ఫోర్లు, 3సిక్సర్లు) బ్యాటింగ్‌లో రాణించాడు. రెండో టి20లోనే రింకు అర్ధ సెంచరీతో వారెవ్వా అనిపించారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 107 పరుగుల కలిపింది. ఈ జోడీని ముస్తాఫిజుర్ విడదీసినా.. హార్దిక్ పాండ్యా(32), రియాన్ పరాగ్(15)లు దుమ్మురేపారు. దాంతో, 19వ ఓవర్‌లో టీమిండియా స్కోర్ 200 దాటింది. నితీశ్, రింకూలు దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపి స్కోర్ బోర్డును పరుగెత్తించారు. ఆ తర్వాత వచ్చిన హార్దిక్ పాండ్యా(32; 19బంతుల్లో 2ఫోర్లు, 2సిక్సర్లు) ఆ విధ్వంసాన్ని తారాస్థాయికి తీసుకెళ్లాడు. దీంతో టి20 క్రికెట్‌లో బంగ్లాదేశ్‌పై టీమిండియా అత్యధిక స్కోర్‌ను నమోదు చేసింది. తొలుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(8), సంజూ శాంసన్(10), అభిషేక్ శర్మ(15) బ్యాటింగ్‌లో రాణించలేకపోయారు. దీంతో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 221పరుగులు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లు రిషాద్ హొస్సైన్‌కు మూడు, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్, ముస్తాఫిజుంకు రెండేసి వికెట్లు దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68